స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

సర్ విచారణ మీ ఇంటి వద్దకే..
- కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఈసి
- ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం

2 లో..

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 135 | శనివారం, అక్టోబర్ 3, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 135 | SATURDAY, OCTOBAR 3, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

# విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్

- రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు • డిసెంబర్ 9 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో అమలు
- సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం • కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- నిత్యం 25 లక్షల మందికి పౌష్టికాహార టిఫిన్ • పలు సంస్థలతో సీఎం సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని విస్తరించనుంది. డిసెంబర్ 9వ తేదీన అన్ని జిల్లాల్లో సెంట్రల్ కిచెన్స్ సేవలను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 25 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉదయం వేళ బలవర్ధకమైన, పరిశుభ్రమైన అల్పాహారం లభిస్తుంది. నవంబర్ 30 నాటికి వంటశాలల నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆహార నాణ్యత, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కిచెన్లను హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. పిల్లలకు అందించే ఆహారంలో ఉండే క్యాలరీల స్థాయిని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా రోజువారీగా ట్రాక్ చేస్తారు. స్థానిక ఆహారపు అలవాట్లను గౌరవిస్తూనే సంపూర్ణ పోషకాలతో కూడిన మెనూను ఖరారు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే బృహత్తర ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు అధికారిక ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాగర్‌కర్నూల్ సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణం కోసం జున్నా సోలార్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును అందించారు. వికారాబాద్ వంటశాల కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల విరాళం చెక్కును సీఎం చేతుల మీదుగా ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీకి అందజేశారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల శారీరక ఎదుగుదల, చదువులో ప్రగతిని నిరంతరం పరిశీలించడానికి డిజిటల్ హెల్త్ రికార్డులను నిర్వహిస్తారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని అరికట్టి పాఠశాలల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పరిశుభ్రమైన వాతావరణంలో వేడివేడిగా సిద్ధమయ్యే అల్పాహారాన్ని ప్రత్యేక వాహనాల్లో నేరుగా బడులకు తరలిస్తారు. ఈ మహత్తర కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థలు కూడా పెద్దపీట వేస్తున్నాయి. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో వంటశాలల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ సెంట్రల్ కిచెన్ కోసం రూ. 5.17 కోట్లు, వికారాబాద్ యూనిట్ కోసం రూ. 4 కోట్లు విరాళంగా అందించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది.



# ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

- సత్యం, అహింస మార్గంలో శాంతి, న్యాయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- బాపూఘాట్‌లో గవర్నర్, సీఎం నివాళులు

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):

గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్? శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని గవర్నర్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, మిగతా 2లో..



# భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

- కిలోమీటర్‌కు రూ.15 చొప్పున పెంపు
- తొలి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30
- పెంచిన ధరలు నేటి నుంచే అమల్లోకి
- లగేజీపై కూడా అదనపు చార్జీలకు అనుమతి
- అధికారికంగా జీవో జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):

ఆటో డ్రైవర్లకు తెలంగాణ ప్రభుత్వ ఊరట కల్పించింది. ఆటో ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు శుక్రవారం రేవంత్ సర్కార్ అధికారికంగా ఒక జీవో కూడా జారీ చేసింది. ఆటోల కనీస చార్జీని రూ.20 నుంచి రూ.30కి పెంచుతున్నట్లు జీవోలో పొందుపర్చింది. ప్రతీ కిలోమీటర్‌కు రూ.11 నుంచి రూ.14కి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇక టిటెన్షన్ చార్జి 50 పైసల నుంచి 75 పైసలకు పెంచగా.. లగేజీ ఛార్జీ 25 పైసల నుంచి మిగతా 2లో..

# జ్ఞానేశ్.. తప్పుకోవాల్సిందే

- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన • సర్ ప్రక్రియలో పారదర్శకత ఉండాలి • జాబితాను మార్చకుండా నిలిపివేయాలి • కాక్రోచ్ జనతా పార్టీ కీలక డిమాండ్..! • ముంబైలో పోటాపోటీ నిరసనలు.. • సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్' ఆందోళన • సీఈసీ రాజీనామా డిమాండ్ చేస్తూ సీజేపీ ఆందోళన • పోటాపోటీ ప్రదర్శనలతో ముంబైలో ఉద్రిక్తత • భారీగా మోహరించిన పోలీసులు, భద్రతా బలగాలు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అభిజిత్ దీప్కే నేతృత్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, మిగతా 2లో..



# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీయే..

- అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పడుతున్నాయి • బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు • బీజేపీలో చేరిన పలుయ్యురు సీరియల్ నటులు..

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):



తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు అక్రమ సంపాదన ఆరోపణలు చేసుకోవడంలోనే మునిగిపోయాయని, సామాన్యుడు ఏం సంపాదించాడని ఎప్పుడైనా పట్టించుకున్నాయా అని ప్రశ్నించారు. వంద రోజుల్లో బీఆరఎస్ అవినీతిని బయటపెడతామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా ఒక్కరినీ జైలుకు పంపలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆరఎస్ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. మిగతా 2లో..

# త్వరలో ఆర్టీసీలో 4,538 పోస్టులు

- ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు
- మంత్రి పొన్నం కీలక ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎసఆర్టీసీ)లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్య లు చేపడుతోంది. త్వరలోనే ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 4,538 పోస్టుల ను భర్తీ చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై ఉన్న పనిభారం తగ్గించడంతో పాటు ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. టీజీఎసఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక, మిగతా 2లో..

# ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

- అందుబాటులోకి ఆర్టీసీ–మెట్రో ఉమ్మడి పాస్ • డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం • 'మీటికెట్'తో సులభ డిజిటల్ ప్రయాణం






హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రయాణీకుల రవాణా అవసరాలను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ప్రయాణించే పౌరుల కోసం హైదరాబాద్ మెట్రో, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) సంయుక్తంగా రూపొందించిన ఒకే ఉమ్మడి పాస్‌ను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ నూతన కామన్ పాస్‌ను ఆవిష్కరించారు. ఈ కామన్ పాస్ ఆవిష్కరణ వెనుక ప్రధాన లక్ష్యం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిరాటంకమైన, సులభతరమైన, సమగ్ర ప్రజారవాణా అనుసంధానాన్ని కల్పించడమే. నిత్యం లక్షలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు నగరంలో ప్రయాణాల కోసం బస్సులు, మెట్రో రైళ్లపై ఆధారపడుతుంటారు. ఇప్పటివరకు వేర్వేరుగా టికెట్లు లేదా పాస్‌లు తీసుకోవాల్సి రావడం వల్ల సమయం వృథా అవ్వడంతో పాటు ఇబ్బందులు ఎదురవుతుండేవి. ఈ కొత్త విధానం ద్వారా ప్రయాణీకులు ఒక్క కార్డుతోనే రెండు రవాణా వ్యవస్థల సేవలను వినియోగించుకోవచ్చు. ప్రయాణీకుల సౌకర్యం కోసం ప్రభుత్వం ఈ కామన్ పాస్‌లలో రోజువారీ, నెలవారీ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మిగతా 2లో..

# 'కల్యాణలక్ష్మి'కి 12 ఏళ్లు పూర్తి

- పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు భరోసా
- ట్విట్టర్(ఎక్స్) వేదికగా కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):



పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు భరోసా ఇవ్వాలనే సదాశయంతో నాటి కేసీఆర్ ప్రభుత్వం అంకురార్పణ చేసిన కల్యాణలక్ష్మి పథకానికి 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. కూతురి పెళ్లి కోసం తల్లిదండ్రులు అప్పులపాలయ్యే పరిస్థితిని ప్రస్తావిస్తూ.. ఈ పథకానికి దారితీసిన సందర్భాలను గుర్తుచేశారు. కళ్యాణలక్ష్మి పథకం అమలులోకి వచ్చి ఈ రోజుతో 12 ఏళ్ళు నిండిన శుభ సమయాన... లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కేసీఆర్ మానవనీయ పాలనకు నిదర్శనం కల్యాణలక్ష్మి పథకం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 135
శనివారం 3 అక్టోబర్, 2026

## భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

(మొదటి పేజీ తరువాయి)

50 పైసలకు పెంచారు. ఇక గరిష్ట లగేజీ పరిమితి 100 కిలోలుగా కొనసాగించారు. ఇ క రాత్రి సమయాల్లో ఛార్జీలపై 1.5 రెట్లు కొన సాగించారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆటో ఛార్జీలను ప్రభుత్వం సవరించింది.కొత్త ఆటో ఛార్జీల అమలు కోసం మీటర్ల రీసెట్టింగ్‌కు ప్ర భుత్వం 3 నెలల గడువు విధించింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వర కు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూ లు చేసుకునేలా వెసులుబాటు కల్పించింది. మూడు నెలల్లోగా ఆటో డ్రైవర్లు డిజిటల్ మీటర్లను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఆటో ఛార్జీలను అధికారికంగా ధృవీకరిస్తూ జీవో 46 జారీ చేసింది. ఈ ఛార్జీలు తక్షణమే అమల్లో వస్తాయని వెల్లడిం చింది. ఇక ట్రాఫిక్ లేదా ఇతర కారణాల వల్ల ఆటో ఆగినప్పుడు నిమిషానికి 75 పైసలు చొప్పున వెయిటింగ్ ఛార్జీ ఖరారు చేశారు. రాత్రి సమయాల్లో ప్రయాణించేవారు సాధార ణ ఛార్జీల కంటే అదనంగా 50 శాతం చెల్లిం చాల్సి ఉంటుంది. ఇక ప్రయాణికులు ఆటో లో తమ వెంట హ్యాండ్ బ్యాగ్, బ్రీఫ్ కేస్ వం టికి ఉచితంగా తీసుకెళ్లవచ్చు. ఇతర పెద్ద లగే జీలు తీసుకెళ్లాలంటే కిలోమీటర్‌కు 50 పైస లు చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుం ది. ఆటోలో తొలి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30గా ఫిక్స్ చేశారు. ఆ తర్వాత ప్రతీ అదనపు కిలోమీటర్‌కు రూ.15 చొప్పున ఖరారు చేశారు. ఇక కొత్త ధరలపై ఆటోల్లో ఫేర్ కార్డులను ఏర్పాటు చేయాలని డ్రైవర్లను ప్రభుత్వం ఆదేశించింది. కాగా ఆటో ఛార్జీల ను పెంచాలని డ్రైవర్ల సంఘాలు ఇటీవల స మ్మెకు పిలుపునిచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆ టోలను నిలిపివేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీంతో ప్రభుత్వం దిగొచ్చి ఆ టో సంఘాలతో చర్చలు జరిపింది. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంతో ఆటో డ్రైవర్లు సమ్మెపై వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లకు ఊరట కల్పిస్తూ ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. అలాగే డ్రైవర్ల సంక్షేమ కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసే పనిలో ప్రభుత్వం ఉంది. అయితే ఛార్జీల పెంపు వల్ల డ్రైవర్లకు ప్రయోజనం చేకూరనుండగా.. సామాన్యులకు భారమనే చెప్పుకోవచ్చు.

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు. గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1157 చరకాలను గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్?ను ప్రత్యేకంగా పరిశీలించారు.

## ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

రోజువారీ ఉమ్మడి పాస్ ధరను రూ.400గా నిర్ణయించారు. ఇందులో మెట్రో ప్రయాణ ఛార్జీ కింద రూ.300 , ఆర్టీసీ ప్రయాణ ఛార్జీ కింద రూ.100 వేర్వేరుగా లెక్కించబడతాయి. అలాగే రోజూ ప్రయాణించే వారి కోసం నెలవారీ ఉమ్మడి పాస్‌ను రూ.8,500లకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నెలవారీ పాస్‌లో మెట్రో వాటా రూ.7,000 కాగా.. ఆర్టీసీ వాటా రూ.1,500గా లెక్కించబడతాయి. ఈ స్మార్ట్ కార్డ్ డిపాజిట్, వినియోగ నిబంధనలకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేశారు. ప్రయాణీకులు మొదటిసారి ఈ కార్డును కొనుగోలు చేసేటప్పుడు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ భవిష్యత్తులో ఈ కార్డు అవసరం లేదనుకుని ఆర్టీసీ లేదా మెట్రో యాజమాన్యానికి తిరిగి ఇచ్చేస్తే ఆ రూ.100 డిపాజిట్ సొమ్మును ప్రయాణీకుడికి తిరిగి వాపసు చేస్తారు. ఈ కామన్ పాస్ వినియోగం లిమిట్స్ విషయానికి వస్తేయ.. ఔటర్ రింగ్ రోడ్(O==) పరిధి లోపల నడిచే అన్న రకాల ఆర్టీసీ సిటీ బస్సులతో పాటు మెట్రో రైళ్లన్నింటిలోనూ ప్రయాణించడానికి ఇది వర్తిస్తుంది. సిటీ సాధారణ, ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే శంషాబాద్ విమానాశ్రయానికి నడిచే ప్రత్యేక ఏసీ బస్సులు అయిన 'పుష్పక' సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. ఈ నూతన ఉమ్మడి పాస్ విధానం వల్ల నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా ప్రజారవాణా వినియోగం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

# జ్ఞానేశ్.. తప్పుకోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

పౌర సమాజ ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన , మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కే, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్‌లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు.

అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్‌లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్ పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి– సర్ ప్రక్రియు సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసనలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.

మరోవైపు ముంబైలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఓవైపు నిరసనలు చేపట్టగా, మరోవైపు ఆ పార్టీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ముంబై' బృందం కౌంటర్ ప్రదర్శన నిర్వహించింది. ఈ పోటాపోటీ ఆందోళనల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ జయంతి సందర్భంగా సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, ముంబైలోని శివాజీ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. తమ నిరసనకు ప్రజలు మద్దతు ప్రకటించాలని పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ విజ్ఞప్తి చేశారు. వీరికి ప్రతిగా జెన్ నెక్ట్స్ ముంబై సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఒక నిరసనకారుడు మాట్లాడుతూ, "అభిజీత్ దీప్కే వంటి వ్యక్తులు రాజ్యాంగాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారు. కానీ రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో, ఎలా గౌరవించాలో మాకు తెలుసు. అందుకే మేం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాక్రోచ్ జనతా పార్టీ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం" అని స్పష్టం చేశారు. ఈ పోటాపోటీ ప్రదర్శనల ప్రభావంతో సోషల్ మీడియాలోనూ ఇరు వర్గాల మద్దతుదారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు జెన్ నెక్ట్స్ మద్దతుదారులు సీజేపీ సభ్యులను 'దిమాగీ నక్సల్స్'గా అభివర్ణించగా, జెన్ నెక్ట్స్ నిరసనల వెనుక బీజేపీ హస్తం ఉందని సీజేపీ వర్గాలు ఆరోపించాయి. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు, భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సీజేపీ చేస్తున్న ప్రచారం ఏ స్థాయిలో విభేదాలకు దారితీసిందో ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.

### జంతర్ మంతర్ వద్ద ఆప్, యూత్, కాంగ్రెస్ నిరసనలు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. 'సేవ్ డెమొక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేతలు ఆతిశీని, సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్?ఐఆర్?) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్?కుమార్?పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్? మంతర్? వద్ద యూత్? కాంగ్రెస్, ఆప్? కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ ఢిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్?, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్? నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్? సింగ్?ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్? ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్? మంతర్? వద్దకు చేరుకోవాలని ఆప్? పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్? సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు. ఆప్, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ముందే ప్రకటించిన నేపథ్యంలో, శుక్రవారం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలోని రాజీవ్? చౌక్?, సెంట్రల్ సెక్రటేరియట్?, జంతర్ మంతర్? సహా 12 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేశారు. అంతేకాదు జంతర్ మంతర్ పరిసరాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. జనపథ్?, పటేల్ చౌక్?, సెంట్రల్? సెక్రటేరియట్?, బారాఖంబా, సేవ్ తీర్థ్?, మండి హౌస్?, లోక్ కల్యాణ్? మార్గ్?, ఐఎన్?ఏ, చావ్రి బజార్?, రామకృష్ణ ఆశ్రమ్? మార్గ్?, ఢిల్లీ స్టేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేస్తున్నట్లు డీఎంఆర్?సీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అయితే రాజీవ్?చౌక్?, మండి హౌస్?, ఢిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్?ఛేంజ్ సౌకర్యం ఉండుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్, ఆల్? ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ?, నేషనల్? స్టూడెంట్స్? యూనియన్ ఆఫ్ ఇండియా , ఇండియన్ యూత్ కాంగ్రెస్ జంతర్ మంతర్? వద్ద నిరసనలు చేపట్టాయి. అయితే ఈ నిరసనలకు ముందుగా పోలీసులు అనుమతి నిరాకరించారు. సున్నితమైన ప్రదేశాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. రాకపోకలను నియంత్రించడానికి, అనధికారిక సమావేశాలను నిరోధించడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## త్వరలో ఆర్టీసీలో 4,538 పోస్టుల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

సర్వీస్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్టీసీలో సిబ్బంది కొరత కారణంగా ఇప్పటికే ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరు గుతోందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తిం చింది. ఈ నేపథ్యం లో 4,538 పోస్టుల నియామక ప్రక్రియను త్వరలో పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కొత్త సిబ్బంది అం దుబాటులోకి వస్తే డిపోలు, బస్సుల నిర్వహణతో పాటు ఇతర విభా గాల్లోనూ ఉద్యోగులపై భారం తగ్గే అవకాశం ఉంటుంది. ఆర్టీసీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది సంఖ్యను పెంచుతున్నట్లు మంత్రి వివరించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందుతున్నాయని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉద్యోగుల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2017 పీఆర్‌సీకి సంబంధించిన పెండింగ్ బకాయిలతో పాటు డీఏ బకాయిలను ప్రభుత్వం పరిష్కరించిందని మంత్రి తెలిపారు. 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న బాండ్లను కూడా క్లియర్ చేసినట్లు చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) బకాయిలపై కూడా మంత్రి పొన్నం వివరాలు వెల్లడించారు. గతంలో రూ.1,205 కోట్లుగా ఉన్న పీఎఫ్ బకాయిలను ప్రస్తుతం రూ.600 కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. అదేవిధంగా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలు కూడా రూ.690 కోట్ల నుంచి రూ.300 కోట్లకు తగ్గినట్లు పొన్నం పేర్కొన్నారు. పీఎఫ్, సీసీఎస్ బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.75 కోట్లు చెల్లిస్తోందని వివరించారు. దీర్ఘకా లంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొత్తం 1,134 కారుణ్య నియామకాలను చేపట్టే ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు. వివిధ కారణాలతో గతంలో శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించబడిన సుమారు 250 మంది ఆర్టీసీ ఉద్యోగుల ను తిరిగి విధుల్లోకి తీసుకున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. టీజీఎసఆర్టీసీ యూనియన్ ఎన్నికలు జరగను న్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలకు మంత్రి పొన్నం పలు సూచనలు చేశారు. ఆయా డిపోలకు చెందిన అధ్య క్షులు, కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని కోరా రు. అన్ని డిపోల్లో పార్టీ నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## సర్ విచారణ మీ ఇంటి వద్దకే..

### కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఈసి

### ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 2(వార్త వేదిక సూర్య):

తెలంగాణా రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ మేరకు ఓటర్లకు నష్టం జరగకుండా, ఇబ్బంది కలగకుండా వారి ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎసఐఆర్ 2026 ప్రక్రియను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎసఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం–6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎసఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆరఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం–6, ఫారం–7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఫారం–6, పెండింగ్ నోటీసులు, ఫారం–7, ఫారం–8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు. ఎసఐఆర్–2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు.

## తమిళనాడులోనూ మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్

### వెట్రి పయనం పథకం ప్రారంభించిన సీఎం విజయ్

చెన్నై: తమిళనాడు సీఎం బాధ్యతలు చేపట్టిన విజయ్.. ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలపై దృష్టి పెట్టారు. రాష్ట్రంలోని మహిళల కోసం ప్రతిష్టాత్మకమైన 'వెట్రి పయనం' (విజయ యాత్ర) పథకానికి శ్రీకారం చుట్టారు. చెన్నైలోని కోయంబేడు బస్ స్టాండ్‌లో అత్యంత వైభవంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం విజయ్ స్వయంగా పాల్గొని ఈ పథకాన్ని ప్రారంభించారు. వెట్రి పయనం పథకం ప్రారంభించిన సీఎం విజయ్ స్వయంగా బస్సులో ప్రయాణించి.. మహిళా ప్రయాణికులకు ఫ్రీ బస్ టికెట్లను ఇచ్చారు. ఈ సందర్భంగా బస్సులో ఉన్న మహిళలు తమ అభిమాన నాయకుడిని చూసి ఉద్వేగానికి లోనయ్యారు. కొందరు యువ తులు సీఎం విజయ్‌తో సెల్ఫీలు దిగగా, మరికొందరు చాక్లెట్లు, తమ సమస్యల వినతిపత్రాలను అందజేశారు. బస్సులో కొందరు మహిళలు తన పక్కనే కూర్చోవాలని కోరగా, వారి ఆప్యాయ తను మన్నించి వారి మధ్యే కూర్చుని మాట్లాడారు. వృద్ధుల ఆయనను ఆశీర్వదించగా, మరికొం దరు కరచాలనం చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమిళనాడు ప్రభుత్వ బస్సుల్లో మహిళ లందరూ ఉచితంగా ప్రయాణించేలా ఈ స్కీమ్ ను తీసుకొచ్చింది టీవీకే ప్రభుత్వం. మహిళల ఆర్థిక స్వావలంబనకు, రవాణా సౌకర్యాలను సులువు చేయడానికి ఈ పథకం ఎంతగానో దోహ దపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. బస్సులో ప్రయాణించి, సామాన్యుడిలా టికెట్లు ఇవ్వడం.. సీఎం విజయ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం రాజకీయ వర్గాల్లోనూ భారీ స్పందన తెచ్చింది.

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీయే..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉపా ధ్యాయులను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆరఎస్ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వినోద రంగంలోని ప్రముఖులను చేర్చుకోవడం ద్వా రా పార్టీ బలోపేతానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చేరికలు జరిగాయి.

## 'కల్యాణలక్ష్మీ'కి 12 ఏళ్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో ఒక గిరిజన తండాలో తమ బిడ్డ పెండ్లి కోసం ఓ కుటుంబం పడిన కష్టాన్ని స్వయంగా చూసిన ఓ సంఘటన ప్రేరణగా కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉద్యమ సమయంలో బానోతు కీమా నాయక్ తన కుమార్తె పెండ్లి కోసం దాచుకున్న సొమ్ము మొత్తం కోల్పోయిన ఘటనను కేసీఆర్ చూసి చలించిపోయి.. ఆ కుటుంబానికి సాయం చేశారని పేర్కొన్నారు. ఆ ఒక్క కుటుంబానికే కాకుండా తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి అండగా నిలబడాలనే ఉద్దేశంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు తీసుకొచ్చారని చెప్పారు. తెలంగాణలోని లక్షల కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి సమయంలో కేసీఆర్ మేనమామ లాగా నిలిచాడని.. పేద కుటుంబాలకు పెద్ద దిక్కైనాడని అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. 1,00,116 కానుకగా అందించాలన్న ఆలోచన కేసీఆర్‌కు తప్ప ప్రపంచంలోని ఏ నాయకుడికి రాలేదని కేటీఆర్ అన్నారు. ఆడబిడ్డ పెళ్లి సమయంలో తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడింది. బాల్య వివాహాలను కూడా తగ్గించింద న్నారు. గత పన్నెండేళ్లలో కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా 16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వెల్లడించారు. 16 లక్షలకు పైగా కుటుంబాలకు రూ.16,375 కోట్లకు పైగా సాయం అందిందని తెలిపారు. కూతురి పెళ్లి అంటే తల్లిదండ్రులకు అప్పుల భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకం పనిచేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. 16 లక్షలకు పైగా ఆడబిడ్డల కుటుంబాలకు ఈ పథకం అండగా నిలిచిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక కళ్యాణలక్ష్మి పథకాన్ని నీరుగార్చడమే కాకుండా.. పూర్తిగా రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మితో పాటు ఇస్తానన్న తులం బంగారం దేవుడెరుగు, అసలు ఈ పథకమే లేకుండా చేసేందుకు రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నాడని చెప్పారు.

## ఇకపై అన్ని సబ్జెక్టులకు ప్రాక్టికల్స్!

### సిలబస్‌తో పాటు మారిన మార్కుల విధానం

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం (2026–27) నుంచి ఇంటర్మీడియట్ ఫస్టియర్ విద్యార్థులకు బోర్డు కీలక మార్పులు తీసుకొచ్చింది. చదువుకునే సిలబస్‌తో పాటు పరీక్షల విధానంలోనూ సమూల మార్పులు చేశారు. ఇప్పటివరకు కేవలం కొన్ని సబ్జెక్టులకే పరిమితమైన ప్రాక్టికల్స్‌ను.. ఇప్పుడు అన్ని సబ్జెక్టులకు (ఇంటర్నల్ అసెస్‌మెంట్ రూపంలో) ప్రవేశపెట్టారు. ఈ కొత్త విధానంపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. కొత్త విధానం ప్రకారం మొత్తం మార్కుల్లో రాత పరీక్షకు 80 శాతం, ప్రాక్టికల్స్‌కు 20 శాతం మార్కులను కేటాయించారు. ఒకవేళ ఎగ్జామ్ 80 మార్కులకు ఉంటే, విద్యార్థులు పాస్ కావాలంటే కనీసం 28 మార్కులు (35 శాతం) సాధించాల్సి ఉంటుంది. అలాగే ప్రాక్టికల్స్‌కు కేటాయించిన 20 మార్కులలో కనీసం 7 మార్కులు వస్తేనే పాసైనట్లు లెక్క. సైన్స్ సబ్జెక్టుల విషయానికి వస్తే.. గతంలో కేవలం సెకండియర్‌లోనే ప్రాక్టికల్స్ ఉండేవి. కానీ, ఇకపై ఫస్టియర్‌లో సగం, సెకండియర్‌లో మరో సగం చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ విషయంలోనూ బోర్డు స్పష్టతనిచ్చింది. ఫస్టియర్ విద్యార్థులకు ఒకే ఒక పాఠ్య పుస్తకం ఉంటుంది. ఇక సెకండ్ ఇయర్లో టెక్స్ట్ బుక్‌తో పాటు ప్రత్యేకంగా 'ఇంగ్లీష్ ప్రాక్టికల్ మాన్యువల' కూడా అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త మార్పులు, సిలబస్ వివరాలు, సబ్జెక్టుల వారీగా మార్కుల కేటాయింపు వంటి సమస్త సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ లో పొందుపరిచామని బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు. ఈ కొత్త పరీక్షా విధానంపై విద్యార్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా చూడాల్సిన బాధ్యత కళాశాలల యాజమాన్యాలపై ఉంది. ఏ సబ్జెక్టుకు ఎన్ని మార్కులు ఉంటాయి, పాస్ మార్కులు ఎలా లెక్కగడతారు అనే పూర్తి వివరాలను ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేలా వివరించాలని బోర్డు ఆదేశించింది. కాబట్టి విద్యార్థులందరూ ఈ కొత్త విధానాన్ని గమనించి అందుకు తగ్గట్టుగా చదువులో విజయం సాధించాలి.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు గుడ్ న్యూస్

### స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల

### నవంబరు 16 నుంచి ఆన్‌లైన్ పరీక్షలు

### అక్టోబర్ 7 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు

హైదరాబాద్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్న ఇన్ సర్వీస్ టీచర్లకు ముఖ్యమైన అప్డేట్ వచ్చింది. వీరి కోసం ప్రత్యేకంగా నిర్వహించే 'టెట్–2' పరీక్షకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అర్హులైన టీచర్ల నుంచి ఈ అక్టోబర్ 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ కమిటీ ఛైర్మన్ నవీన్ నికోలస్ గురువారం (అక్టోబర్ 1న) అధికారిక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నవంబరు 16 నుంచి 21వ తేదీ వరకు వేర్వేరు విడతల్లో నిర్వహించను న్నారు. ఈ స్పెషల్ టెట్ ఫలితాలను డిసెంబరు 9 నుంచి 11వ తేదీల మధ్య విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ విధానంలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే 2028 ఆగస్టు నాటికి టెట్ ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అని సుప్రీం కోర్టు ఆదేశించింది.



# రంగారెడ్డి



## కాటేదాన్ ఆటో స్టాండ్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**

కాటేదాన్ ఆటో స్టాండ్ ఆవరణలో ఐఎల్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎల్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే రైతు, కార్మికుడు, డ్రైవర్, హమాలీ, మేస్త్రీ, చిరు వృత్తిదారుడు ప్రతి ఒక్కరి కష్టాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడే చేతులకు గౌరవం, కార్మిక కుటుంబాలకు భద్రత, ప్రతి కార్మికుడికి న్యాయం అందించడమే నిజమైన ప్రజాసేవ అన్నారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గంలో నడుస్తూ అసంఘటిత కార్మికుల సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. కార్మికుడి చెమటే దేశ అభివృద్ధికి పునాది అని, కార్మికుడికి గౌరవం ఉన్నప్పుడే సమాజానికి నిజమైన గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు సి. అమర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. భాస్కర్, హనుమాన్ ఆటో స్టాండ్ అధ్యక్షులు కె. మనోజ్ రెడ్డి, రాజన్న, శ్రీనివాసులు, సునీల్, జగన్, రాములు, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ టీడీపీ సీనియర్ నాయకులు యూ. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



మైలర్ దేవ్ పల్లి డివిజన్ పద్మ శాలి పురం లోని జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో దేశపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, బస్తీ వాసులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు ఎప్పటికీ ఆచరణీయమని కొనియాడారు. "జై జవాన్ – జై కిసాన్" నినాదంతో దేశాన్ని నడిపించిన లాల్ బహదూర్ శాస్త్రి క్రమశిక్షణ, నిరడంబరత నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఈ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రముఖులు, పద్మ జ్యోతి యువజన నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

**సికింద్రాబాద్, అక్టోబర్ 02(వార్త వేదిక సూర్య)**



ప్రజల సమస్యలు తెలుసుకుని ఎల్లప్పుడూ పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ తెలిపారు. శుక్రవారం అంబర్ నగర్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో బస్తి కమిటి సమీక్ష సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి సాయి శరణ్, జాయింట్ సెక్రెటరీ రోహిత్, పాకసాయి, నాని, సాయి, మధుకర్, ప్రమోద్ నిర్మ, ట్రెజరర్ వర లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిపురంలో 18వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



పద్మశాలిపురంలోని శ్రీశ్రీశ్రీ శివ మార్కండేయ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను దేవాలయ కమిటీ, యువజన సంఘం కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు.అక్టోబర్ 11 నుంచి 20 వరకు ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బాలా త్రిపురసుందరి, గాయత్రి, అన్నపూర్ణ, మహాచండి, లలితా త్రిపురసుందరి, సరస్వతి, మహాలక్ష్మీ, దుర్గా, మహిషాసురమర్దిని, రాజరాజేశ్వరి దేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అక్టోబర్ 21న బుధవారం సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించడంతో పాటు ముక్కుపుడక, పట్టు చీరల కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## దేశానికి గాంధీజీ చేసిన సేవలు మరువలేనివి

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ

**సికింద్రాబాద్, అక్టోబర్ 02(వార్త వేదిక సూర్య)**



దేశానికి గాంధీజీ చేసిన సేవలు మరువలేనివని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని జామియా ఉస్మానియాలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ..అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బిఆర్ఎస్ నాయకులు రాజేష్, పాకసాయి, జగన్, సుంకు రామచందర్, లక్ష్మణ్, రవి, గీత, నందిత, సుకుమారి, భూలక్ష్మి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నవదుర్గ అసోసియేషన్ 'కర్రపూజ'

**- ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆరంభం**

**- ముఖ్య అతిథిగా హాజరైన కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



కాటేదాన్ డివిజన్‌లో భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ నడుమ నవదుర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'కర్రపూజ' కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆరంభంలో భాగంగా ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ?బాబుల్‌రెడ్డి నగర్‌లోని బొడ్రాయి వద్ద నవదుర్గ అసోసియేషన్ కమిటీ సభ్యులు, లక్ష్మీ ప్రసన్న ఎస్‌ఎల్‌ఎఫ్ ఆహ్వానం మేరకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆచార్యుల వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా తెచ్చిన కర్రను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ... దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం ఆవిర్భవించిన జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సకల శుభాలను ప్రసాదించే దేవీ నవరాత్రులను భక్తులంతా కలిసికట్టుగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

నవరాత్రుల సందర్భంగా నవదుర్గ అసోసియేషన్ ప్రాంగణంలో అమ్మవారి దివ్య మంగళ విగ్రహాన్ని కొలువుదీర్చి తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు నిర్వహించనున్నారు. ప్రతీ రోజూ అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రి అవతారాలలో భక్తులకు దర్శనమివ్వ నున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో హోమాలు, లలితా సహస్రనామ పారాయణాలు, మహానివేదన, హారతి, తీర్థప్రసాద వితరణ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో నవదుర్గ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు, లక్ష్మీ ప్రసన్న ఎస్.ఎల్.ఎఫ్ సభ్యులు, కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షులు ఉప్పల్ శ్రీను, పూజారి శివ, రఘువీర్, సంతోష్, బొంబాయి రవి, రాజ్ కుమార్, పూజారి నరసింహ, ప్రవీణ్, సన్ని, ప్రసన్న, పద్మ, పుష్ప, సింధు, శంకరమ్మ, కృష్ణవేణి, శ్రీశైలం, శ్రీకాంత్, మహమూద్, కిట్టు, మహేష్, సెంట్రింగ్ సాయి, కార్తీక్, లచ్చు, రమేష్, చరణ్, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలవడమే నిజమైన సామాజిక సేవ

**కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నెక్నాంపూర్ వాసికి సిటిజన్స్ కౌన్సిల్ ఆర్థిక సహాయం**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న నెక్నాంపూర్ గ్రామానికి చెందిన పాకాల యాదయ్య కుటుంబానికి ది సిటిజన్స్ కౌన్సిల్ (ఫర్ ఎ బెటర్ సొసైటీ) ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకుంది. యాదయ్య అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న కౌన్సిల్ అధ్యక్షులు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, కార్యవర్గ సభ్యులు రమ్మ సుబ్బారెడ్డి స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించారు. యాదయ్య కుమారుడు పాకాల సాయి మున్సిపల్ సిబ్బందిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వ్యవస్థాపక ఛైర్మన్ ధూళిపాళ సీతారాం, జాయింట్ సెక్రటరీ అనుపమ్ కపూర్, కార్యవర్గ సభ్యులు ఆకుల నరేష్, రామ చంద్రరావు పాల్గొని కుటుంబానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సామాజిక సేవ అని పేర్కొన్నారు. ప్రజాసేవ కేవలం పౌర సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు అవసరమైన సమయంలో చేయూతనివ్వడంలోనూ ప్రతిబింబిస్తుందని తెలిపారు. నెక్నాంపూర్‌లో సామాజిక ఐక్యత, సేవాభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించే దిశగా ది సిటిజన్స్ కౌన్సిల్ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని వెల్లడించారు.

# ఎల్లుబొడ అంగన్వాడీ కేంద్రంలో అగ్నిప్రమాదం

**పరికరాలు, ఆట వస్తువులు, రిజిస్టర్లు, గుడ్లు, బియ్యం దగ్ధం**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



ఎల్లుబొడ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని అంగన్వాడీ టీచర్ తెలియజేయడంతో జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ)కి వెంటనే సమాచారం అందించారు. కలెక్టర్, డీడబ్ల్యూఓ ఆదేశాల మేరకు సంఘటనపై వెంటనే స్పందించిన సీడీపీఓ కవిత, సూపర్‌వైజర్ శారద ఎల్లుబొడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి అగ్నిప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. అగ్నిప్రమాదంలో కేంద్రంలోని బరువు తూచే పరికరాలు, ఆట వస్తువులు, పాత రిజిస్టర్లు, సుమారు 90 గుడ్లు, 50 కిలోల బియ్యం దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో డీడబ్ల్యూఓకు నివేదిక అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్నిప్రమాద ఘటనపై అట్టాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.



## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘన నివాళి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**

జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మైలార్‌దేవ్ పల్లిలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాగే 'జై జవాన్--జై కిసాన్' నినాదంతో దేశ సైనికులు, రైతుల్లో స్ఫూర్తి నింపిన లాల్ బహదూర్ శాస్త్రి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణా పత్రాల అందజేత

**- సూత్ర ఫౌండేషన్, బాలమిత్ర ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ**

**- కొత్త బ్యాచ్‌లకు దరఖాస్తుల ఆహ్వానం**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



స్థానిక యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి, వారి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో సూత్ర ఫౌండేషన్ మరియు బాలమిత్ర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 45 రోజుల ఉచిత బేసిక్ కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మణికొండ ప్రాంతంలో నిర్వహించిన ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 74 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలమిత్ర ఫౌండేషన్ ప్రతినిధులు చంద్రిక, పద్మలతో పాటు సూత్ర ఫౌండేషన్ ప్రతినిధులు అడ్వకేట్ మీనా లక్ష్మి, మౌనికలు హాజరై విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... "ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం ప్రాథమిక అవసరంగా మారింది. స్థానిక యువతీ యువకులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం అభినందనీయం" అని పేర్కొన్నారు. సాంకేతిక శిక్షణ ద్వారా యువత స్వయం సమృద్ధి సాధించడమే తమ ఫౌండేషన్ల ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. కొత్త బ్యాచ్‌లకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం:త్వరలో ప్రారంభం కానున్న తదుపరి బ్యాచ్‌లలో శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ?వివరాలు: ?వయోపరిమితి: 15 నుండి 32 సంవత్సరాల మధ్య గల యువతీ యువకులు అర్హులు. ?శిక్షణ ప్రదేశం: మణికొండ, హైదరాబాద్. ?కోర్సు ఫీజు: పూర్తిగా ఉచితం. ?ఆసక్తి కలిగిన అభ్యర్థులు క్రింది గూగుల్ ఫామ్ (గూగుల్ ఫామ్)https://forms .gle/apkA2b3p SaMe3v936 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

### - ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి అక్టోబర్ 2:**



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అహింసా మార్గంలో చేసిన కృషిని స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, సునీల్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, మాజీ జెడ్పీటీసీ పాండు, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ నందం, మాజీ కౌన్సిలర్ విష్ణు, శ్రవణ్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గాంధీ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్, అక్టోబర్ 02(వార్త వేదిక సూర్య)**

సికింద్రాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గాంధీ చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మేడిశెట్టి బాలాజీ, అశ్విన్, పవన్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువెత్తు రూపం లాల్ బహదూర్ శాస్త్రి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**




మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మైలార్దేవుపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బొమ్మ రాజు నర్సింహా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. దేశానికి "జై జవాన్.. జై కిసాన్" అనే స్ఫూర్తిదాయక నినాదాన్ని అందించిన మహనీయుడని తెలిపారు. శాస్త్రిఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్నస్వామి, కుమార్, నరసింహ, రాహుల్ శెట్టి పాల్గొన్నారు.

## గాంధీజీకి నివాళులర్పించిన సోమ శ్రీనివాస్ గుప్తా

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



గాంధీ జయంతి సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్‌లోని గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జీహెచ్ఎంసీ మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా పూలమాల వేసి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, అహింస, సమత సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గాంధీజీ చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. దేశాభివృద్ధికి, సామాజిక మార్పుకు గాంధీజీ ఆలోచనలే దిక్సూచి అని ఉద్ఘాటించారు. ?ఈ కార్యక్రమంలో సురేష్, కిషోర్, సోమ సందీప్, రమేష్, వనం శ్రీనివాస్, రుషి, ప్రభాకర్, శ్రీనివాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భీష్మ పితామహుడు వి. తులసి రామ్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



భీష్మ పితామహుడిగా కీర్తి పొందిన కీర్తిశేషులు వి. తులసి రామ్ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు హాజరై వి. తులసి రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.వివిధ వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి ఆప్కో కాలనీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీలోని చిన్నపిల్లలకు, వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ?ఈ కార్యక్రమంలో అక్కేమ్ రాఘవేందర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, మైస్ రెడ్డి, గాజుల నరేష్ యాదవ్, మాచర్ల చిరంజీవి, ఎర్వ మహేష్, పల్నాటి సతీష్, పవన్ గుప్తా, శివ పద్మశాలి, వెంకటేష్, రాము, సామల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**రాజేంద్రనగర్, అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శంషాబాద్ పట్టణ కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శీను పాల్గొని గాంధీకి నివాళులర్పించారు.

## చిలుకూరు మత్స్యకార సంఘంలో నీళ్ల సమస్యను తీర్చిన అధ్యక్షుడు కొండకళ్ళ శ్రీనివాస్ ముదిరాజ్

**మొయినాబాద్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 02 (వార్తా వేదిక సూర్య)**



చిలుకూరు మత్స్యకార సంఘంలో మంచినీటి సమస్య ఉందని అధ్యక్షుడు కొండకళ్ళ శ్రీనివాస్ ముదిరాజ్ కు సంఘ సభ్యులు చెప్పడంతో సానుకూలంగా స్పందించి వెంటనే సంఘం ఆవరణలో బోరు వేయించడం జరిగింది బోరులో నీళ్లు రావడంతో బోరు మోటర్ దింపడం జరిగింది బోరు మోటర్ ను ప్రారంభించిన మత్స్యకారా సంఘం అధ్యక్షుడు కొండకళ్ళ శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మంచిరేవుల ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, రాములు, బురకాయల వెంకటేష్ ఉపాధ్యక్షు ,మంచిరేవుల యాదగిరి జనరల్ సెక్రెటరీ ,గొడుగు శ్రీకాంత్ డైరెక్టర్, తోట్కట్ల ప్రవీణ్ , ఊరెడి బాయమ్మ ,గరుగు శ్రీకాంత్ ,చాకలి గూడెం శ్రీరాములు, బురకాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 135
శనివారం
03 అక్టోబర్ 2026



## విజయ డెయిరీకి భారీ అభివృద్ధి ప్రాజెక్టులు

### శివరాంపల్లిలో కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం!

### -మంత్రులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోంబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :
శివరాంపల్లి వద్ద విజయ డెయిరీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ నూతన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మెగా ఆయిల్ ప్యాకింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన విజయ పర్ల్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అదేవిధంగా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న విజయ డెయిరీ నూతన విక్రయ కేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా విజయ డెయిరీ కార్యకలాపాలు మరింత విస్తరించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంది. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విజయ డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 2 ( వార్త వేదిక సూర్య):



మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ పాటించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సేవాభావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజిరెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర ఆలయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

ఆలేరు, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. మహాదేవన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జస్టిస్ ఆర్. మహాదేవన్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు జేసీజే కోర్టు ఇన్‌చార్జి జి. స్వాతి, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్, ఏజీపీ హరిబాబు, న్యాయవాదులు బి. శ్రీనివాస్ గౌడ్, శివకుమార్, తోటకూర రాజు, పూల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా డీఎస్పీ శ్రీనివాస నాయుడు, సీఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్‌హెచ్‌ఓ ఉదయ్ కిరణ్, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు మండల తహసీల్దార్ ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కొలనుపాక సోమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో స్థానిక భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయం

కూకట్ పల్లి, అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య) :
భారతదేశానికి స్వాతంత్రం రావడానికి మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి కె పి హెచ్ బి 5వ ఫేజ్ జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గాంధీ పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపించిన సత్యం, శాంతి, అహింస మార్గాలు మనందరికీ ఎల్లప్పుడు మార్గదర్శకంగా నిలవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల నిరసనకు బండి రమేష్ మద్దతు.

కూకట్‌పల్లి, అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య) :
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్--1లో తమకు కేటాయించాల్సిన స్థలాలు, ఇళ్ల కోసం ఉద్యమకారులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఉద్యమకారులతో మాట్లాడి వారి సమస్యలను, డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నల్లా నరసింహుల పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

### - వీవర్స్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్

ఆలేరు, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన తెలంగాణ టైగర్ నల్లా నరసింహులు సేవలు చిరస్మరణీయమని ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ అన్నారు. నల్లా నరసింహుల శత జయంతి ఉత్సవాలను శుక్రవారం ఆలేరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లా నరసింహుల చిత్రపటానికి దాసి శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లా నరసింహులు ధైర్యసాహసాలతో పోరాడారని తెలిపారు. పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి



స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గాడ పెల్లి రమేష్, వైస్ చైర్మన్ చింతకింది రంగా, డైరెక్టర్లు అందె రాములు, ఎలగందుల పద్మ, బేతి భాగ్యసత్యం, చింతకింది సత్య నారాయణ, రేగోటి వెంకటేష్, చింతకింది సిద్ధులు, బిర్రు వెంక టేష్, పసునూరి యాదగిరి, బేతి వెంకటేష్, చిట్టిమెళ్ల కృష్ణ, బేతి చంద్రశేఖర్, చింతకింది గిరిప్రసాద్, చింతకింది గణేష్, బింగి శ్రీను, చింతకింది కృష్ణారి, బేతి నాగరాజు, బేతి ఆంజనేయులు, సొసైటీ సభ్యులు, చేనేత కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

## జూన్ 2027 వరకు ఉపాధి కల్పనకు ముందస్తు ప్రణాళిక

### - తాజాపూర్ గ్రామ సభలో VB-GRAM-G డైరెక్టర్ పి. శివశంకర్

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని భువనగిరి మండలం తాజాపూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకాల సంతోష్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభకు ఎదీ-+=ూవీ-+, గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం డైరెక్టర్ పి. శివశంకర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు, వర్టికల్ సోక్ పిట్లు, పాఠశాలలోని రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎదీ-+=ూవీ-+ డైరెక్టర్ పి. శివశంకర్ మాట్లాడుతూ.. గ్రామంలోని కూలీలకు జూన్ 2027 వరకు నిరంతర ఉపాధి కల్పించేలా ముందస్తుగా పనులను గుర్తించి సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గ్రామంలోని సహజ వనరులు, భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్‌లను రూపొందించి, అవసరమైన పనులను శాస్త్రీయంగా గుర్తించాలని తెలిపారు. ఇంకుడు గుంతలు, ఫారం పాండ్లు, కమ్యూనిటీ సోక్ పిట్లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు, బోర్ రీచార్జ్ పిట్లు, చెక్‌డ్యామ్‌లు వంటి నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు పనులను గుర్తించి గ్రామ సభ ఆమోదంతో ఎదీ-+=ూవీ-+ ప్రణాళికలో చేర్చాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షాధార పంటలపై పూర్తిగా ఆధారపడకుండా పంట మార్పిడి విధానాలను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కిరణ్ చరణ్ పాడే, పి. శ్రీలక్ష్మి, ఎం. శ్రీనివాస్, ఎం. శేషుకుమార్, సురేష్‌బాబు, జి. సురేష్, ఎం. శ్రీనివాస్‌రెడ్డి, సి.హెచ్. శ్రీనివాస్, గ్రౌండ్ వాటర్ శాఖ సైంటిస్ట్ వైష్ణవి, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ అబేద్ ఖాన్, వీణా జి. విజయలక్ష్మి, మండల పంచాయతీ అధికారి దినకర్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాజశేఖర్, ూరా బాలస్వామి, ఉప సర్పంచ్ వారిగంటి కృష్ణతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు.

### సమస్యల పరిష్కారం కోసం కూకట్ పల్లిలో ఆందోళన చేపట్టిన జర్నలిస్టులు.

### మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు.

కూకట్ పల్లి, అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య):
ప్రభుత్వాలు మారుతున్న ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కేపిహెచ్ బి కాలనీ రోడ్డు నంబర్ 1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎంఏ.కరీమ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనకు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు




గడ్డమీది బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించాలని గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోట్ల పరమేశ్, నవీన్ రెడ్డి, గంగరాజు, హరిబాబు, శశిధర్, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గింజుపల్లి వేణు మాధవ్, జయకుమార్, కావూరి ప్రవీణ్, సముద్రాలు కిరణ్, రాము సామల, విద్యాసాగర్ రెడ్డి, బంటు ప్రవీణ్, హరికృష్ణ, చాటమోని రాము, మారుతి సాగర్, రాజు, రాకేష్, ఆనంద్, పంతం వెంకటేష్, రాజు, అనిల్ యాదవ్, రామ్ రెడ్డి, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి స్థానిక జర్నలిస్టు లు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి

కూకట్ పల్లి, అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య) :



తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా కీలక బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలోని పేద, ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలకు అండగా నిలవడం, వారి సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం తన ప్రాధాన్యతలని తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, ప్రధాన వ్యవస్థాపక కార్యదర్శి కొట్టం మధుసూదన్ రెడ్డిలకు భాస్కర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి మార్గదర్శకత్వంలో సంఘం ఐక్యత, అభివృద్ధి, బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. రెడ్డి సామాజిక వర్గంలోని పేద కుటుంబాల అభ్యున్నతి, విద్యా, ఆర్థిక సాధికారత, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రెడ్డి సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

## మహాత్మాగాంధీ కు ఘన నివాళులు

### మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

మంథని,అక్టోబర్ -02( వార్త వేదిక సూర్య )
గాంధీ జయంతి సందర్భంగా మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ... మహాత్మాగాంధీ గారు దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అహింస, సత్యాగ్రహ మార్గాల్లో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి



స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని చైర్మన్ గారు తెలిపారు. ప్రతి ఒక్కరూ గాంధీజీగారి ఆశయాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత, ఎల్లంకి వంశీధర్ , నాయకులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్

మంథని, అక్టోబర్ -02 ( వార్త వేదిక సూర్య )
వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి డి ఎ ఫ్ ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో



ఖాన్సాయిపేట, భట్ పల్లి గ్రామాల్లో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాల పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడం లో ప్రజలు భాగస్వాములు కావాలని ఎఫ్ఆర్ఓ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం శివ్వారం వన్య ప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్ పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓటి. సతీష్ కుమార్ తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్ ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# నల్లగొండ

## నల్లా నరసింహులు త్యాగాలు మరువలేనివి

### సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య)



నల్లా నరసింహులు త్యాగాలు మరువలేనివని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ పద్మశాలి సంఘం కార్యాలయంలో నల్లా నరసింహులు శతజయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై ఆయనా చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..నల్లా నరసింహులు సాధారణ పద్మశాలి కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన యోధుడిగా గుర్తింపు పొందారని, ఆయనను ప్రజలు విప్లవ సింహం, తెలంగాణ టైగర్ వంటి పేర్లతో స్మరించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ నరేందర్, తిరందాస్ యాదగిరి, మంద ఈశ్వర్, దాస రాజేశ్వర్, ఒగ్గు శ్రీధర్, వైట్ల వెంకటాద్రి, చింతకింది మల్లేష్, చిదురాల శ్రీనివాస్, కర్నాటి వెంకటేష్, చింతకింది సాయికిరణ్, జపేట రాజు, తౌటం సతీష్, దిండి గల శ్రీకాంత్, తిరుమల రవి, కర్నాటి ఆనంద్, తిరుమల సంతోష్, ఆనందాస్ కరుణాకర్, కందగట్ల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రి ఆశయాలను ఆచరించాలి

ఆలేరు, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):
ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గాలను, లాల్ బహదూర్ శాస్త్రి పాటించిన నిజాయితీ, క్రమశిక్షణ, దేశసేవ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏ. అంజనేయులు, కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జెట్ట నిరజ సిద్ధులు, మున్సిపల్ ఆర్ఐ ఈ. వెంకటేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్

మంథని, అక్టోబర్ -02 ( వార్త వేదిక సూర్య )
వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి డిఎఫ్ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో ఖాన్సాయిపేట, భట్ పల్లి గ్రామాల్లో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాల పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడం లో ప్రజలు భాగస్వాములు కావాలని ఎఫ్ఆర్ఓ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం శివ్వారం వన్య ప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్ పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓటి. సతీష్ కుమార్ తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్ ల డిప్యూటీ రేంజ్, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపిన ఇనుముల

మంథని, అక్టోబర్ -02 ( వార్త వేదిక సూర్య )
మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి 29 ఏండ్లకే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయినప్పటి నుండి నేటికీ 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.

1999లో రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువు, మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు మరణాంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన జననేత శ్రీధర్ బాబు అని ఆయన గుర్తు చేశారు. 29 ఏండ్లకే 1999 సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్టోబర్ 6వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సమీప టిడిపి అభ్యర్థి స్వర్గీయ చందుపట్ల రాంరెడ్డి గారిపై 15 వేలకు పైగా ఓట్ల మెజారిటీ తో మొదటి సారి విజయం సాధించారు. అప్పటి నుండి తన 56 ఏండ్లలో 5 మార్లు మంథని ఎమ్మెల్యేగా రెండు మార్లు రాష్ట్ర మంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు తన రాజకీయ జీవితంలోకి అడుగిడీ,మొదటిసారి పొందిన చారిత్రక విజయానికి అక్టోబర్ 6వ తేదీకి విజయవంతంగా 27 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈరోజు వారికి అభినందనలు తెలిపి, శాలువా తో సత్కరించి రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకోవడం జరిగింది. సతీష్ భార్య ఇనుముల విజేత ఆయన వెంట ఉన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపు...

### జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్

పెద్దపల్లి,అక్టోబర్ - 02 ( వార్త వేదిక సూర్య )
మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం 2026 ఆగస్టు/సెప్టెంబర్ దశకు సంబంధించిన దరఖాస్తుల సమర్పణ గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30తో ముగియాల్సిన దరఖాస్తుల గడువును అక్టోబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

విదేశాల్లో మాస్టర్స్, డాక్టరల్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హత కలిగిన బీసీ, ఈబీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరులు కలిపి రూ.5 లక్షల కంటే తక్కువగా ఉండాలని, దరఖాస్తు సమయంలో అభ్యర్థి వయస్సు 35 సంవత్సరాలు దాటకూడదని తెలిపారు. డిగ్రీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రీన్ లో 260 మార్కులు లేదా జిమెట్ లో 500 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో నిర్దేశిత మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. తోఫల్ లో 60 మార్కులు లేదా ఐల్ట్స్ లో 6.0 బ్యాండ్ లేదా పిఈటీ లో 50 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో అర్హత సాధించి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ కోరారు. రిజిస్ట్రేషన్, దరఖాస్తు విధానం, అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, అక్టోబర్ -02 ( వార్త వేదిక సూర్య )



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్

## గాంధీజీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం

దేవరకొండ అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు గాంధీ బజార్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దూదిపాల వేణుధర్ రెడ్డి, మహమ్మద్ రయీస్, మారుపాకుల సురేష్ గౌడ్, నజీరుద్దీన్, వాంకునావత్ బిక్కు నాయక్, కిన్నెర హరికృష్ణ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ వర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతు సంఘం జాతీయ మహాసభల గోడ రాతలు

**- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

నాంపల్లి అక్టోబర్ 2(వార్త వేదిక సూర్య)




నల్గొండ జిల్లా నాంపల్లి మండలం అఖిలభారత 36వ రైతు సంఘం మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో వాల్ రైటింగ్ గోడ రాతలు రాయించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ అఖిల భారత రైతు మహాసభలు జయప్రదం చేయాలని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య బిరుదోజు శ్రీనివాస్, నేరెళ్ల రవి, సైదులు, వెంకటేష్ పాల్గొన్నారు

## గట్టుప్పల్ తెరటపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ వేడుకలు

గట్టుప్పల్.అక్టోబర్ 2.వార్త వేదిక సూర్య:



దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటు గట్టుప్పల మండల కేంద్రం లోని గట్టుప్పల్ తెరటపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగిరికొండ పురుషోత్తం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం అహింస స్వచ్ఛత గ్రామ స్వరాజ్యం వంటి ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు.గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నేలంటి స్వామి, సింగిరికొండా వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి నేలంటి వెంకటేశం, ఉపాధ్యక్షుడు నేలంటి నరేందర్,సోమరపు నర్సింహ, గజావెల్లి లక్ష్మయ్య,సింగిరికొండా సురేష్, తెలుకుంట్ల రామకృష్ణ, నేలంటి రాజు, దిడిగం రాజేష్,నిల రవి పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.. సర్పంచ్ కదిరే . లింగయ్య

మునుగోడు. అక్టోబర్ 2.వార్త వేదిక సూర్య:.

ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చొల్లేడు సర్పంచ్ కదిరే.లింగయ్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని చొల్లేడు గ్రామపంచాయతీ ఆవరణంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుష్ప. ఉపసర్పంచ్. వనం. అమరావతి. వార్డునెంబర్లు బొడ్డు.స్వామి. బుడిగపాక. శివ.ఉడుగల.స్వామి. జనగాం.విజయలక్ష్మి. మాజీ ఎంపీటీసీ వనం. యాదయ్య. ముప్ప.ఎల్లారెడ్డి.వంగూరి. మారయ్య. బొడ్డు.రవి. బొడ్డు.రాజు.బొడ్డు.మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎరుకల గణేష్ ఎంపిక



గట్టుప్పల.అక్టోబర్2.వార్త వేదిక సూర్య:

జాతీయ స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు గట్టుప్పల్ మండల కేంద్రనికి కు చెందిన ఎరుకల గణేష్ ఎంపికయ్యారు. చత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని బిలాయిలో ఈ నెల 2 నుంచి 7 వరకు జరుగనున్న 45వ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలకు రెఫరీగా ఎంపిక కావడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి రమణ రాష్ట్ర చీఫ్ రిఫరీ ఆర్.వెంకట రామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. టి. శ్రీనివాస్ గారు ప్రధాన కార్యదర్శి. ఎ. బయన్న. గారు సంయుక్త కార్యదర్శి పి. జంగయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

గట్టుప్పల.అక్టోబర్ 2.వార్త వేదిక సూర్య:

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం గట్టుపల్ మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మునుకుంట్ల గాలయ్య, వర్కాల అశోక్, ఈడం గణేష్, సురిగిస్వామి, చెరుపల్లి రమేష్, భీమనపల్లి రవిశంకర్, భీమనపల్లిరాజు, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న సూర్యాపేట ఫోటోగ్రాఫర్ మదూరి బ్రహ్మచారి

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 02:( వార్త వేదిక సూర్య)

జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పత్రిక ఫోటోగ్రాఫర్ మదూరి బ్రహ్మచారి జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వికాస్ క్యాంపస్ లో 157వ గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన సమావేశంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు తీసిన ఫోటోలలో రెండింటిని ప్రదర్శించగా ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివిటీ ఆఫ్ కల్చర్ కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ ఏపీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా దేశ స్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, మల్లికార్జున రావు, శివ వరప్రసాద్, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, తమ్మా శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ సేవ

వార్తా వేదిక సూర్య అక్టోబర్ 2 గజ్వేల్

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదిన ఉత్సవాలను పురస్కరించుకొని సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మండల శాఖ ఆధ్వర్యంలో అంగన్ మిలన్ సేవ

'సేవాసంకల్ప్ అభియాన్'లో భాగంగా గజ్వేల్ మండలం దాతర్ పల్లి గ్రామంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ టీచర్ దోబ్బల సుజాతను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఉన్న వసతులు, సౌకర్యాలు, పిల్లలకు అందుతున్న సేవలు, కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నాము తదనంతరం చిన్నారులకు అరటి పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బారు అరవింద్ బిజెపి గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం మండల అధ్యక్షుడు జూపల్లి



సాయికిరణ్,సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సిల్వేరి కుంకుమా రాణి,సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుమతి,జిల్లా కార్యవర్గ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి, గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ టౌన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంతూరి మమత,గ్రామ ప్రజలు దొబ్బల మల్లయ్య ,జూపల్లి యాదగిరి గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నంబర్ ప్లేట్ అంకెలు మారుస్తూ చలాన్లకు ఎగవేత






**పోలీసుల దృష్టి మళ్లించి ఇతర వాహనాలకు చలాన్లు పడేలా చేసిన కారు డ్రైవర్**

**ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఎస్ఐ యాదవేంద్రా రెడ్డి**

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 02:( వార్త వేదిక సూర్య)

తన కారుకు ట్రాఫిక్ చలాన్లు పడకుండా తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ పై ఉన్న అంకెలను మారుస్తూ, పోలీసుల దృష్టిని మళ్లించి ఇతర వాహనాలకు చలాన్లు పడేలా చేస్తున్న ఓ కారు డ్రైవర్ ను సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు.

నంబర్ ప్లేట్ లోని అంకెలను మార్చడం ద్వారా తన వాహనానికి బదులుగా అదే నంబర్ గా కనిపించే ఇతర వాహనాలపై చలాన్లు పడేలా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వాహన తనిఖీల్లో భాగంగా అనుమానం వచ్చి ఆపి పరిశీలించగా ఈ మోసం బయటపడింది.

ఈ ఘటనపై సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ యాదవేంద్ర రెడ్డి మాట్లాడుతూ వాహన నంబర్ ప్లేట్ లో అంకెలను మార్చడం, నంబర్ ను తారుమారు చేయడం, పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పట్టుబడిన కారుపై కేసు నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఇకపై ఎవరైనా తమ వాహనాలకు చలాన్లు పడకుండా ఉండేందుకు నంబర్ ప్లేట్ లో అంకెలను మార్చడం, ఇతర వాహనాలకు చలాన్లు పడేలా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ యాదవేంద్ర రెడ్డి హెచ్చరించారు. వాహనదారులు నంబర్ ప్లేట్లను ఎలాంటి మార్పులు చేయకుండా నిబంధనల ప్రకారం వినియోగించాలని సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు**

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 02:( వార్త వేదిక సూర్య)

దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని టి యు డబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) దేశవ్యాప్త డిమాండ్ల డే నిర్వహించాలన్న పిలుపుమేరకు ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టి, కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో చేసి, భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు రాసిన వినతి పత్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు అందించిన




సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదే రాము, సీనియర్ జర్నలిస్టులు వర్ధెల్లి అరుణ కృష్ణ, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుంకెనపల్లి విద్యార్థినికి ప్రతిష్ఠాత్మక గోల్డ్ మెడల్

**వరుస విజయాలతో గ్రామానికి గర్వకారణంగా కక్కిరేణి మనోజ్ఞ**

వార్తా వేదిక సూర్య : చిట్యాల అక్టోబర్ 2



చిట్యాల, నల్గొండ జిల్లా: చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెందిన కక్కిరేణి మనోజ్ఞ విద్యారంగంలో వరుస విజయాలు సాధిస్తూ గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో ఎం.ఏ. తెలుగు కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆమెకు గోల్డ్ మెడల్ లభించింది. 2024లో ఎం.ఏ. తెలుగు ప్రవేశ పరీక్షలో 15వ ర్యాంకు సాధించి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో సీటు పొందిన మనోజ్ఞ, తన విద్యాభ్యాసంలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఆమె గోల్డ్ మెడల్‌కు ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టి ఆర్ డి ఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ చేతుల మీదుగా కక్కిరేణి మనోజ్ఞ గోల్డ్ మెడల్ అందుకున్నారు. అంతేకాకుండా మనోజ్ఞ 2025 జూన్‌లో ఖ+జ-చీజులో అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత సాధించగా, 2026 జూన్‌లోనూ ఖ+జ-చీజు అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హతను మరోసారి సాధించారు. విద్యారంగంలో తన ప్రతిభను చాటుకుంటూ వరుస విజయాలను సొంతం చేసుకుంటున్నారు. మనోజ్ఞ సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సుంకెనపల్లి గ్రామానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్టులకూ క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

**ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులు సైతం సేవలందిస్తున్నారు**

**పోస్టు కార్డు ఉద్యమ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే143 అధ్యక్షుడు జయశంకర్ గౌడ్**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )

అక్రిడి టేషన్ అర్హత కలిగిన జర్నలిస్టు లందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న మాదిరి క్యాష్ లెస్ హెల్త్ కార్డుల మంజూరు చేయ డంతో పాటు జర్నలిస్టుల న్యా యమైన సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 రోజులపాటు ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ పిలుపు మేరకు




మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివ చ్చిన జర్నలిస్టులు ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు గోలి విజయ్ కుమార్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ , నీలం వెంకట మధు, సల్వాది జానయ్య, ఓడపల్లి మధు, ముచర్ల విజయ్, ఆకాష్, ముచర్ల శ్రీనివాస్, నర్సింగరావు, లక్ష్మీనారాయణ, జానీ, పోగుల రమేష్ గౌడ్, బొడ్డుపల్లి రామకృష్ణ, చిక్కుల యాదగిరి, పేరం సుభాష్, వెంకన్న, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8 వరకు సేవ్ డెమోక్రసీ, వారంగా నిరసన తెలుపుతాం.

**డిసిసి అధ్యక్షుడు కైలాస్ నేత**

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )

ఏఐసీసీ ,టీపీసీసీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 8 వరకు సేవ్ డెమోక్రసీవారం గా ప్రకటించిన నేపథ్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో యాదవ భవన్ లో ఇండియా కూటమి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత,టీజెస్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీసీ చేపట్టిన సర్ ప్రక్రియ బీజేపీ కి అనుకూలంగా జరుగుతుందని.ఇది దేశానికి ప్రమాదమని, ప్రజాస్వామ్య హత్యని అన్నారు. సీసీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి మోడీ అమిత్ షా లకు,తొత్తుగా పనిచేస్తూ సుమారు 13 కోట్ల సామాన్య పేదల ఓట్లు తొలగించారని ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని దేశ ప్రజలను తీవ్రంగా ఖండించాలని, బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన



అఖిలపక్ష పార్టీల సమావేశాలు,7 తేదీన జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ర్యాలీ క్లాక్ టవర్ నుండి గాంధీ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు. మోడీ, అమిత్ షా లు రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,ఎండి అజీజ్,మట్టపల్లి నాగరాజ్,అనంత సాయి కుమార్,దండంపల్లి శంకర్, దీపంగి అశోక్, మధగోని వెంకన్న పాల్గొన్నారు.



## నాంపల్లి మండల కేంద్రంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నాంపల్లి అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):

నలగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కత్తి రవీందర్ రెడ్డి గారి ప్రత్యేక ఆదేశాల మేరకు, నాంపల్లి టౌన్ ప్రెసిడెంట్ పానగంటి వెంకటయ్య గారి నాయకత్వంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో 12వ వార్డు మెంబర్ గాదపాక రాములు, గాదపాక రమేష్, 5వ వార్డు మెంబర్ కామిశెట్టి నాగరాజు, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, మాజీ వార్డు మెంబర్ పూల చిన్న వెంకటయ్య, షాఖ జానీ, గాదపాక నాగరాజు, సోషల్ మీడియా ప్రతినిధి కామిశెట్టి యాదయ్య (ఛత్రపతి)లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నాంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి తహసీల్దార్ శ్రీ అంబాటి ఆంజనేయులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబాటి ఆంజనేయులు గారితో పాటు కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (=×), వీఆర్‌ఓలు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానం

దేవరకొండ, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య ):-

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా దేవరకొండ పట్టణంలోని ఐబీ వద్ద పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, బిజెపి నల్గొండ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జల్దా భాస్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, నేతల వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు రాము నాయక్ చండీశ్వర్, రెడ్డి శంకర్, సముద్రాల సహదేవులు తదితరులు పాల్గొన్నారు

## విలేకరుల అభివృద్ధి టియుడబ్ల్యూజే లక్ష్యం

దేవరకొండ అక్టోబర్ 2 ( వార్తా వేదిక సూర్య ):-

టీయూడబ్ల్యూజే పెద్ద అడిశర్లపల్లి మండలం నూతన అధ్యక్షులుగా గణపురం శంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆయన మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పీఏ పల్లి మండలం సీనియర్ జర్నలిస్టు ఘనపురం శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది అధ్యక్షులుగా గణపురం శంకర్ క్యాపిటల్ ఇన్ఫర్మేషను కరస్పాండెంటుగౌరవ అధ్యక్షులుగా మద్దిమడుగు సదానందం సామాజిక తెలంగాణ నల్గొండ జిల్లా బ్యూరో గౌరవ సలహాదారుగా బడుగుల కృష్ణ రవితేజ నియోజకవర్గ ఇన్చార్జ్ఉపాధ్యక్షులుగా గుండాల వెంకటేశ్వర్లు ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యదర్శిగా భాష్పాక రవి రవి తేజం పీఏ పల్లి సహాయ కార్యదర్శిగా బొడ్డుపల్లి కళాచారి వి ఫై ప్రజావాణి కోశాధికారిగా కోమండూరు శ్రీరమన జనం న్యూస్ ప్రచార కార్యదర్శిగా మదర్ శంకర్ మిషన్ 108 న్యూస్ కార్యవర్గ సభ్యులుగా ధర్మాపురం అమరేందర్ జనం సాక్షి మద్దిమడుగు సాయికుమార్ సామాజిక తెలంగాణ గోలి శ్రీధర్ ఆర్ ఎన్ ఆర్ న్యూస్ నీలం తిరుమల్ అక్షిత న్యూస్ ముండ్ల గిరి మిషన్ తెలంగాణ భరత్ కుమార్ సిక్స్ న్యూస్ పేర్ల జితేందర్ క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పీఏ పల్లి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన టియుడబ్ల్యూజే పీఏ పల్లి మండల అధ్యక్షులు ఘనపుర శంకర్ మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై నిరంతరం వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ విలేకరులకు సహాయ సహకారంగా ఉంటానని అన్నారు టీయూడబ్ల్యూజే అభివృద్ధికై తన వంతు కృషి చేస్తూ నాపై మీరందరూ ఇచ్చినటువంటి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన అన్నారు.

## గుండ్రాంపల్లి లో బాలల పరిరక్షణ కమిటీ నియామకం

వార్త వేదిక సూర్య : చిట్యాల అక్టోబర్ 2

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభలో భాగంగా. బాలల పరిరక్షణ కమిటీ నియామకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అశ్రిత సంస్థ కోఆర్డినేటర్ ఎర్ర శోభారాణి మాట్లాడుతూ గ్రామాలలో 21 వ వయసు దాటిన అబ్బాయిలకు మరియు 18 సంవత్సరాల నుండి అమ్మాయిలకు మాత్రమే వివాహాలు చేయాలని మైనర్ ఉన్నటువంటి బాలబాలికలుగా చేయడం చట్టరితే నేరమని అన్నారు. బాలల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి ఉన్నతమైన చదువులకు అందరూ తోడ్పడాలని అన్నారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీ నియామకం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న ను గౌరవ అధ్యక్షులుగా. గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ను కార్యదర్శిగా. అంగన్వాడి టీచర్ బి. శమంత ను కో కన్వీనర్ గా గ్రామ జిపిఓ జ్యోతి. ఏఎన్ఎం ఆర్ హేమలత. ప్రాథమిక పాఠశాల ప్రజలు పద్యాలు ఎం హేమలత. సభ్యులుగా నియామకం చేయడం జరిగింది

## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వేదికగా తెలంగాణ బ్రాహ్మణ ఐఖ్యవేదిక,తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐఖ్యవేదిక సంయుక్తంగా తలపెట్టిన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర పోస్టర్ ను నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, దేవులపల్లి రంగారావు, గంప రామశర్మ, కిరణ్ కుమార్ శర్మ,కంచనపల్లి రవీందర్రావు,గుడా జయరామ్,గూడా రాజేశ్వరరావు,నారపరాజు రజనీరావు, జ్యోతి కులకర్ణి, చకిలం వేణుగోపాలరావు కందాలశ్రీనివాసాచార్యులు, పసునూరి రాంబాబు,ఉడుగు వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్లకు చీరల పంపిణీ

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )




గాంధీ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వీపర్లకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ రీజనల్ సంఘం అధ్యక్షులు కొర్ర లింగా నాయక్ పదవీ విరమణ సందర్భంగా 12 మంది స్వీపర్లకు చీరలను పంపిణీ చేశారు. గిరిజన సేవా సంఘం అధ్యక్షులు ఆంగోత్ ప్రవీణ్ కుమార్, రీజనల్ సెక్రెటరీ డీజే రావు చేతుల మీదుగా స్వీపర్లకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగా నాయక్ తన ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలమణి, ఆర్టీసీ సిబ్బంది, సంఘం నాయకులు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 135
శనివారం
03 అక్టోబర్ 2026

## జల మహోత్సవ వేడుకలు

**నాంపల్లి, అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య):**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత, పారిశుద్ధ్యం మరియు సురక్షిత తాగునీటి ప్రాముఖ్యతను చాటిచెప్పే ఉద్దేశంతో నాంపల్లి మండలం లింగోటం గ్రామంలో గాంధీ జయంతి మరియు జలజీవన మిషన్ -- జల మహోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో మిషన్ భగీరథ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినయ్, చంద్రరెడ్డి, ఉపసర్పంచ్ గడ్డి శ్రీను, వార్డు సభ్యులు నల్లపు వెంకటేశ్వర్లు, కీత హరిబాబు, నల్లపు నాగరాజు, మారగోని గంగయ్య, భూషిపాక దశరథ పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రముఖులు, సిబ్బంది గడ్డి పుల్లయ్య, సూరిగి నర్సింహా, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎదీఖ శ్యామల, అంగన్వాడీ టీచర్లు ధనమ్మ, పరమేశ్వరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెస్ట్ సేవా సొసైటి ఆద్వర్యం లో గాంధీజీ జయంతి

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )**

బెస్ట్ సేవా సొసైటీ ఫౌండర్ బుక్కా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు కక్కిరేణి గ్రామ సర్పంచ్ పిట్ట రామ్ రెడ్డి, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు దాచేపల్లి ఈశ్వరయ్య తదితరులు పూలమాలతో ఘనంగా మహాత్మునికి నివాళులు అర్పించారు. అనంతరం బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, దుప్పట్ల పంపిణీ, పండ్ల పంపిణీ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట వేణుగోపాలరావు, శ్రీదేవి, కుక్కడపు నరేష్, అల్లాని జ్యోతి, ఉప్పల రామక్రిష్ణ సహకారాలు,వేముల సైదులు, మిర్యాల రామకృష్ణ కృషి కూడ కలదన్నారు.

## ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### టియుడబ్ల్యూజే ( ఐజేయు)జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )**



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. ఐజేయు పిలుపుమేరకు నల్లగొండలోని టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం రామగిరి సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. అశ్వక్ అహ్మద్. అబ్బోజు మదనాచారి చిన్న పత్రికల జిల్లా అధ్యక్షుడు, పిట్టల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి, దోటి శ్రీనివాస్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి, మాదరి యాదగిరి జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు , వంగాల శ్రీనివాసరెడ్డి నల్గొండ డివిజన్ అధ్యక్షుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి జిల్లా యాదగిరి.కె జగదీశ్వర చారి ప్రచార కార్యదర్శి, ఊర రమేష్, ఉయ్యాల లింగయ్య, ఎండి ఖుద్దుస్, దేవరకొండ యాదగిరి, డి సైదులు యాదవ్, చేపూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతే సేవతో పరిశుభ్రతపై అవగాహన

**సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 02:( వార్త వేదిక సూర్య )**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంజి రోడ్ లో మహాత్మా గాంధి విగ్రహం వద్ద స్వచ్ఛత సేవ పోస్టరు ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, డిఎస్పి ప్రసన్న కుమార్ , కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, మాజి ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, గోపారపు రాజు, మంచాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు పుట్టపాగ మహేంద్రనాథ్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ హై స్కూల్ లో కీ.శే పుట్టపాగ మహేంద్రనాథ్ జన్మ శతాబ్ది జయంతి సంచిక ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహేంద్ర నాథ్ రాజకీయ, నైతిక, ఆర్థిక జీవితాన్ని నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ఎం.ఏ హఫీస్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ విద్యా సంఘం కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, పుట్టపాగ మునీంద్ర నాథ్ పుట్టపాగ రవీంద్రనాథ్ రిటైర్డ్ డిఐజి ,వంకేశ్వరం లక్ష్మయ్య, వంకేశ్వరం చెన్నయ్య ,డాక్టర్ నూర్జహాన్, సోమ సోమిశెట్టి, శ్రీధర్ సాయిబాబు సిపిఐ నాయకులు ఆనంద్ సిపిఎం నాయకులు ఆర్ శ్రీను, పర్వతాలు మహేంద్రనాథ్ యువక సంఘం నాయకులు పరశురాములు ఆంధ్రప్రదేశ్ ఐక్యత సమాజ ప్రతినిధులు రాజారాం పాఠశాల సిబ్బంది బండారు రవికుమార్, వహీద్ ఖాన్ మురళి ,ఆర్ సత్యం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 02 (వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు,మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు గారు మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అందించిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి, పోలీస్ వ్యవస్థకు ఎంతో మార్గదర్శకం. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరచుకోవాలి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సేవకు పోలీసులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, ఎస్ఐలు రమేష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా, శివాజీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలి

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**

మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్లో నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన బక్క కుటుంబ సభ్యులను అభినందించారు.

ఉదండాపూర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల నిర్మాణాలు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, నాలుగు మండలాల్లో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

జడ్చర్ల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం గణనీయమైన నిధులు మంజూరు చేసిందని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని వెల్లడించారు. అన్ని వర్గాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా జడ్చర్లలో హిందువుల స్మశానవాటికకు 5 ఎకరాలు, ముస్లిం మైనార్టీలకు 2 ఎకరాలు, క్రైస్తవ మైనార్టీలకు 2 ఎకరాల స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ను కోరినట్లు తెలిపారు.



రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. అవసరమైన గ్రామాల్లో ముందుగానే బోర్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ను కోరినట్లు వివరించారు. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్కు త్వరలో నూతన పాలకమండలిని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని, వారికి అందుబాటులో ఉండి సేవలందించే సమర్థులైన వ్యక్తులకు మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

## గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులు..

### సత్యం, అహింస, సేవా మార్గాలు నేటికీ స్ఫూర్తిదాయకం: అదనపు ఎస్పీ సురేష్ కుమార్..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (ఏఆర్) సురేష్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను ఆచరిస్తూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. గాంధీజీ పాటించిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బుడ్డ అంజి బాబు

### జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ చారి.. బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**



భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మహబూబ్‌నగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించడంపై బుడ్డ అంజి బాబు, జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ చారి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, బీజేపీ పాలమూరు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు శ్రీనాథ్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా బుడ్డ అంజి బాబు మాట్లాడుతూ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తానన్నారు. బీజేవైఎంను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడంతో పాటు యువతలో పార్టీ పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంలో నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా పాలమూరు జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ చారి, జగమైపల్లి బుడ్డ అంజి బాబు కు అభినందనలు తెలిపారు. కొత్తగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీజేవైఎంను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి..

### జడ్చర్ల డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**

డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), జడ్చర్లలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి చరిత్ర అధ్యాపకులు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, డాక్టర్ సదాశివయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ ప్రవచించిన సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయుధ బలం కాకుండా సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారని వివరించారు.

సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి పోరాటాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా




ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో గాంధీజీ ఇచ్చిన 'చేయండి లేదా చావండి' (డూ ఓర్ డై ) పిలుపు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని మరింత పెంచిందని పేర్కొన్నారు.

గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్య మార్గాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులతో పాటు కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, డాక్టర్ సదాశివయ్య, విక్రమ్, ప్రతాప్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6న ఎమ్మెస్ ఎఫ్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

**తొర్రూర్ అక్టోబర్ 02(వార్తా వేదికా సూర్య)**



వర్గీకరణ ఫలాలు మాదిగ జాతికి అందేలా, మాదిగలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 32 సంవత్సరాలుగా అహర్నిశలు ఉద్యమం కొనసాగిస్తున్నారు. అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యమని, అందులో విద్యార్థులు సేవలు ఎనలేనివని,మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. మందకృష్ణ మాదిగ ఉద్యమానికి తొర్రూరు మండలం నుంచి సంపూర్ణ మద్దతు అందిస్తూ, అధిక సంఖ్యలో మాదిగ విద్యార్థి విభాగం నుంచి తరలిరావాలని,ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని, మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య )**



నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వేదికగా తెలంగాణ బ్రాహ్మణ ఐఖ్యవేదిక,తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐఖ్యవేదిక సంయుక్తంగా తలపెట్టిన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర పోస్టర్ ను నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం ఉందని, మాతృత్వ మాధుర్యాన్ని పంచి పెట్టగలరు. మరణానికివెరవక, ఆయుధం చేపట్టిన చరిత్ర తెలంగాణ మహిళలదని అన్నారు.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర చేపట్టటం చాలా మంచి కార్యక్రమం అని, ఏ అసెంబ్లీ వద్ద మహిళా శాసనసభ్యులకు అవమానం జరిగిందో అక్కడ నుండే ఈ యాత్ర ప్రారంభిస్తే బావుంటుందని సూచించారు.

గత కెసిఆర్ ప్రభుత్వంలో బ్రాహ్మణులకు అత్యంత ప్రాధాన్యత గౌరవం దక్కిందని 100 కోట్లతో బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేశారని, పేద బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ విద్య కొరకు 20 లక్షలు ఇచ్చారని, ధూప దీప నైవేద్య స్కీం కింద మొదట ఆరు వేలు ఆ తర్వాత పదివేలకు వారి గౌరవ వేతనాలు పెంచారని, కెసిఆర్ ప్రభుత్వ హాయంలో సంబంధవర్గాలు సంతోషంగా ఉన్నాయని, కానీ ఇప్పుడు అలా లేదని అన్నారు. బ్రాహ్మణ పరిషత్ కు బస్వరాజు శ్రీనివాస్ లాంటి వ్యక్తిని చైర్మన్ చేయడం అత్యంత దురదృష్టకరమని ఇలాంటి వ్యక్తుల వల్ల వారి వ్యవహార శైలి వల్ల అటు ప్రభుత్వము, ఇటు బ్రాహ్మణ సంఘాలపలుచనైపోతున్నాయని అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐక్యవేదిక.. కలిసి చేస్తున్న తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ దీక్ష యాత్రకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఉద్యమాలఖిల్ల నల్లగొండ గడ్డపై నుండి ఈ యాత్ర ప్రారంభించడం మీకు విజయాన్ని చేకూరుస్తుందని, అన్ని బ్రాహ్మణ సంఘాలు కలిసి ఐక్యంగా ముందుకు పోవాలని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ బ్రాహ్మణ సమైక్య సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, దేవులపల్లి రంగారావు, గంప రామశర్మ, కిరణ్ కుమార్ శర్మ,కంచనపల్లి రవీందర్రావు,గుడా జయరామ్,గూడా రాజేశ్వరరావు, నారపరాజు రజనీరావు, జ్యోతి కులకర్ణి,చకిలంవేణుగోపాలరావు కందాల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలి

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను వెంటనే అందించాలని,జిల్లా శాఖ అధికారి తీరు, వ్యవహారం వల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హత గల జర్నలిస్టులు తీరని అన్యాయానికి గురవుతున్నారని టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ విజయ్ కుమార్ సురేష్ కుమార్లు మండిపడ్డారు. శుక్రవారం ఐజేయు జర్నలిస్టు సంఘం పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా నుండి అంబేద్కర్ కూడలి వరకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గాంధీ పార్క్ వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లాలోని జర్నలిస్టులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజు గౌడ్, కల్వకుర్తి అధ్యక్షులు కాసూరి శ్రీనివాసులు, అచ్చంపేట సాయిబాబా అన్ని నియోజకవర్గ, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలుకాల కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 02 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ పంజాగుల్ల నాగేందర్ గౌడ్, బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ అతినారపు వెంకటేష్ , ఓబీసీ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్లపల్లి శ్రీను ,సంగిశెట్టి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్దీపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**

చిన్నచింతకుంట మండలం పర్దీపూర్ గ్రామ ప్రజలు, విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మహబూబ్‌నగర్ నుంచి పర్దీపూర్ మీదుగా ఆత్మకూరుకు ప్రతిరోజూ బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప్ప నర్సింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బురనప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అహింసా మార్గంలో నడవడమే గాంధీజీకి నిజమైన నివాళి

### మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్‌లి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో ఉన్న గాంధీజీ విగ్రహానికి, డీసీసీ కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ కమిటీ సభ్యులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, వేముల కృష్ణయ్య, ఎం.ఏ. కలీమ్, బంగ్లా రవి, రాములు యాదవ్, మీడియా సెల్ సీజే బెనహర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మండల అధ్యక్షుడు మహేందర్, కార్పొరేటర్లు తాహెర్, రమేష్ బాబు, సద్దుల శేఖర్, ఉమర్ కొత్వాల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**



జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎల్ప్రటి అశోక్ కుమార్ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, చాకలి యాదయ్య, సలీమ్, బి. రాము, వెంకటేష్, నర్సింలు, దండు నరేష్, గోపాల్, వినయ్ కుమార్, ప్రభాకర్, శ్రీను, అంజి, లక్ష్మయ్య, బొర్ర రమేష్, అశోక్, బాలరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం..

### ఖైదీలు తప్పులను సరిదిద్దుకుని గౌరవప్రదమైన జీవితం గడపాలి: జిల్లా జడ్జి ప్రేమలత..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):**

గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ డి.జానకి, విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఖైదీలతో అధికారులు మాట్లాడారు. ఖైదీల సంక్షేమం, పునరావాసం, భవిష్యత్తు జీవితం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కాళిదాస్, డీఎల్ఎస్ఏ చైర్‌పర్సన్ ఇందిరా, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# మోటకొండూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- సత్యం, అహింసలే గాంధీజీ ఆయుధాలు: భాస్కరుణి రఘునాథ రాజు**

**మోటకొండూరు, అక్టోబర్ 2 (వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథ రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రఘునాథ రాజు మాట్లాడుతూ.. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన గాంధీజీ సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలకులను ఎదిరించారని గుర్తుచేశారు. శాంతియుత పోరాటం, సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం వంటి మహా ఉద్యమాలతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ఆయన అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బుగ్గ కొమరయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంత మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యాసగల్ల చందు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండు రంగయ్య గౌడ్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్, జిల్లా మహిళా జనరల్ సెక్రెటరీ బోట్ల కవిత, ఆత్మ కమిటీ డైరెక్టర్ రేగు రమేష్, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ వార్డు సభ్యులు జూకంటి మధు, బాల్ద మధు, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు బాల్ద సిద్ధులు, సీనియర్ నాయకులు



కొల్లూరు యాదగిరి, భూమండ్ల ఇస్తారి, మోటే మల్లేష్, గిరబోయిన మల్కయ్య, ఏత్తరి బాలరాజు, బోలగాని జహంగీర్, సంఘు శేఖర్ రెడ్డి, బోట్ల నాగులు, అద్దమడుగు నాగరాజు, గవ్వల సిద్ధులు, వట్టిపెల్లి మధు, రేగు బాలరాజు, మహిళా నాయకురాలు వంగపల్లి మానస లు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**బొమ్మలరామారం అక్టోబర్ 2 వార్త వేదిక సూర్య**

మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పలు గ్రామాలలో గాంధీ విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళు లర్పించారు. మండలంలోని మరియాల గ్రామంలో గాంధీ విగ్రహావిష్కరణలో మాజీ పిఎసిఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోకు మధుసూదన్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ గాంధీజీ చూపిన అహింస మార్గంలో నడవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**( ఐజేయు ) జిల్లా ఉపాధ్యక్షులు దబ్బేటి సోంబాబు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఎన్ చారి డిమాండ్.**

**మోత్కూరు, అక్టోబర్ 2 ( వార్త వేదిక సూర్య):** జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు దబ్బేటి సోంబాబు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఎన్ చారి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జర్నలిస్టులో సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యూ జే (ఐజేయు ) కేంద్ర కమిటీ పిలుపుమేరకు పాత్రికేయుల దినం పురస్కరించుకొని శుక్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మహాత్మా గాంధీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు అందజేసేందుకు జర్నలిస్టులకు భద్రత చట్టం తేవాలన్నారు. పత్రిక స్వేచ్ఛను, మీడియా కార్మికుల, సామాజిక ఆర్థిక బాధ్యతను పరిరక్షించడానికి కీలకమైన 6 ముఖ్యమైన



డిమాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలలో భాగంగా త్వరలో ఎమ్మెల్యే ఎంపీ మంత్రులతో పాటు భారత రాష్ట్రపతి కి వినతి పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షులు ఆకవరం శ్రీనివాసచారి, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు దబ్బేటి రమేష్, గాదేబోయిన నాగరాజు,సూరారం నర్సింహ్మ, గంట శ్రీనివాస్ రెడ్డి, పోచం కన్నయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్,వారాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా భాష బోయిన చంద్రయ్య

**అడ్డగూడూర్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా భాషాబోయిన చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా లొడంగి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా నూకల సోమేష్, కార్యదర్శిగా చెడే శ్రీను, కోశాధికారిగా భాష బోయిన శేఖర్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుకూలంగా పనిచేస్తూ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెడే అంబేద్కర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు వెంకన్న, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు కుక్కునూరు విష్ణువర్ధన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతమాత ముద్దుబిడ్డల జయంతి వేడుకలు

**- గాంధీ , మాజీ ప్రధాని లిలాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి వేడుకలు**



**చౌటుప్పల్ అక్టోబర్ 2 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని రాజీవ్ స్మారక భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖయ్యూం, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ స్మారక ఆర్గనైజర్ సెక్రెటరీ నల్ల నరసింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు నందగిరి భీమయ్య, రామాలయ ధర్మకర్త ఆవుల యేసు యాదవ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి, మండల ప్రచార కార్యదర్శి యాస నరసింహారెడ్డి, ఐఎన్‌టియుసి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదాని గోపాల్, ఐఎన్‌టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, నాయకులు సుర్కంటి భగవంతు రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్**

బొమ్మలరామారం, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య): మండలంలో విధి నిర్వహణలో ఉన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె వెంకట్ రెడ్డి గారి పై కావాలని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తీవ్రంగా ఖండించారు. వివాదంలో ఉన్న ఫౌతి విషయంలో పట్టా మార్పు చేయడం కోసం మండల కేంద్రానికి చెందిన బెజ్జంకి వెంకట్ రెడ్డి, అతని కుమారుడు ప్రమోద్ రెడ్డి లు ఆఫీసు కి వచ్చి ఆర్ ఐ వెంకట్ రెడ్డి పై అనుచితంగా ప్రవర్తించి, దుర్భాశలాడిన విషయం లో వారిపై పోలీస్ వారికి కంప్లీట్ చేయగా వారిపై కేసు నమోదు చేసి పోలీసులు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా రెవిన్యూ ఉద్యోగుల పై ఎవరు ఇబ్బందికి గురిచేసినా , అందరం సంఘటితం గా ఎదుర్కోవాలి అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై అనుచితంగా ప్రవర్తించిన, అకారణంగా దూషించిన, ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్ అన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఆర్‌పీఆర్‌పీ స్కూల్లో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్



**ఆలేరు, అక్టోబర్ 2, వార్తా వేదిక సూర్య :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆలేరు పట్టణంలోని ఆర్‌పీఆర్‌పీ స్కూల్ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించినప్పుడే భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన అహింస, పరిశుభ్రత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు మల్లెల సరిత, శ్రీకాంత్,జూకంటి సంపత్ గారు , జట్ట నీరజ, సిద్ధులు, ఆంజనేయులు, మరియమ్మ, మార్కు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చింతకింది మురళి , కాంగ్రెస్ నాయకులు పిక్క శ్రీనివాస్, తాళ్లపల్లి మహేష్ , రఫీ తదితరులు పాల్గొన్నారు.

# రాజామాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**మోత్కూరు, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య):** 'కార్తీక దీపం' సీరియల్‌లో డాక్టర్ బాబు పాత్రలో నటించిన ప్రముఖ సీరియల్ నటులు నిరూపమ్ పరిటాల,మంజుల పరిటాల దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని మండలంలోని పాటిమట్ల గ్రామంలో శుక్రవారం శ్రీ రాజమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ ఎడ్యుకేషన్ సెంటర్‌లోని పిల్లలకు అల్పాహారం, పెద్దలకు లుంగీలను పంపిణీ చేశారు. రాత్రి పిల్లలకు అన్నదానం నిర్వహించారు. నిరూపమ్, మంజుల దంపతులు అనేక సేవా కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తున్నారని, వారిపై ఉన్న అభిమానంతో ఈ సేవా కార్యక్రమాన్ని వారికి అంకితం చేస్తున్నట్లు శ్రీ రాజమత ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్, అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్‌రెడ్డి,సభ్యులు మంగమ్మ,సంరాట్, సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉన్న ఆర్ఐపై దాడి హేయకరం

**- దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు:**

**గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్**

**యాదాద్రి భువనగిరి/ వార్త వేదిక సూర్య:-** బొమ్మలరామారం మండలంలో విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) కె. వెంకట్ రెడ్డిపై జరిగిన దాడిని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాస్, ప్రతినిధి పి. దనంత, ఇతర నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. వివాదంలో ఉన్న ఫౌతి విషయమై పట్టా మార్పు కోసం బొమ్మలరామారానికి చెందిన ఓ రైతు మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఆర్ఐ వెంకట్ రెడ్డిపై సదరు రైతు అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, దుర్భాషలాడుతూ దాడికి యత్నించారని వారు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, సదరు వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై, ముఖ్యంగా రెవెన్యూ అధికారులపై ఇలాంటి దాడులు, బెదిరింపులు సరికాదన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను




అకారణంగా దూషించిన, దాడులకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని గుర్తుచేశారు. రెవెన్యూ ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురైతే సంఘటితంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామ పాలన అధికారులు ముక్త కంఠంతో హెచ్చరించారు.

# గీత కార్మిక సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు కప్పల రవి కుమార్ గౌడ్.**

**మోత్కూరు,అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య) :** కులవృత్తులల్లో అత్యంత ప్రమాదకరమైన గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సర్దార్ సర్వాయి పాపన్న గీతకార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు కప్పల రవికుమార్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గీత కార్మికుల ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాలలో నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమిలో ప్రభుత్వమే కేటాయించాలని, ఈత,ఖర్జూర చెట్లను పెంచి ఇవ్వాలన్నారు. తాటి,ఈత చెట్ల పన్ను విధానం తిరిగి అమలు చేయాలని,గీత కార్మికులకు ఐ డి కార్డులు తక్షణమే ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న కార్మికుల ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కల్లుగీత కార్మిక సంఘం ఎన్నికల గెలుపొందిన పాలకవర్గాన్ని ఆయన పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా



ఉపాధ్యక్షులు పంజాల మల్లేష్ గౌడ్,ధబ్బేటి సోంబాబు గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆనంద్ గౌడ్,జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి,సొసైటీ కార్యదర్శి బైరు బిక్షం, పాలకవర్గం సభ్యులు బొడిగే శ్రీహరి,బంధారపు యాదగిరి, ఎస్ కిష్టయ్య,బుషిగంపల పుష్ప,నాయకులు బుర్ర యాదయ్య,ధబ్బేటి రమేష్,బీసు మధు,మొరిగాల శ్రీనివాస్, రాజయ్య,వెంకన్న,ఎరుకల రాజు,చక్రపాణి,ఎరుకల నర్మద పాల్గొన్నారు.

# భువనగిరి సబ్ జైల్లో న్యాయవిజ్ఞాన సదస్సు

**భువనగిరి టౌన్, అక్టోబర్ 2(వార్తా వేదిక సూర్య):** గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భువనగిరి సబ్‌జైలులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ పాల్గొనిమహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలిసీ తెలియక చేసిన తప్పులతో జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు ఇకపై సత్ప్రవర్తనతో మెలిగి, తిరిగి నేరాల వైపు వెళ్లకుండా మంచి మార్గంలో సాగాలని సూచించారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుని జీవితాలను నష్టపరుచుకోవద్దని అన్నారు. అనంతరం ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు పర్యవేక్షకులు జాతోతూ నెహ్రూ, డిప్యూటీ లీగల్




డిఫెన్స్ కౌన్సిల్ బొమ్ము వెంకటేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నారగోని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి




**భువనగిరి టౌన్, అక్టోబర్ 2.(వార్తా వేదిక సూర్య):** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రపతి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని, కలెక్టర్ అనురాగ్ జయంతిలను కోరారు. ఈ మేరకు వారికి యూనియన్ సభ్యులు శుక్రవారం వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించేందుకు, అన్ని ఆసుపత్రులలో జర్నలిస్టుల హెల్త్ బీమా వర్తించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తి, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, నాయకులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు



**వలిగొండ : అక్టోబర్ 2 ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కామ్రేడ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి మరణించడం సిపిఎం పార్టీకి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్వగ్రామంలో ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, ఎల్లంకి మహేష్, సలిబద్రి రవీందర్, సుద్దాల సాయికుమార్ ,మండల కౌన్సిల్ సభ్యులు సొప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**





**భువనగిరి టౌన్, అక్టోబర్ 2 వార్త వేదిక సూర్య** పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని మన్ గార్డెన్స్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన పట్టభద్రులు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, గడువులు తదితర అంశాలపై పూర్తి సమాచారం అందించాలని సూచించారు.పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని గ్రామ, మండల, పట్టణ స్థాయిలో విస్తృతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేసేలా సమన్వయంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్, కాదురి అచ్చయ్య, సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, మహిళ మోర్చ అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి,టౌన్ అధ్యక్షులు రత్నపురం బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమనాథ క్షేత్రంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- కరపత్రాలు ఆవిష్కరించిన చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మొగుదాల పావని**





**చౌటుప్పల్, అక్టోబర్ 2 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 11 నుంచి 21 తేది వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాల కరపత్రాలను పురపాలిక చైర్ పర్సన్ మోగుదాల పావని శుక్రవారం ఆవిష్కరించారు. సోమనాథ మహర్షికి పూజలు నిర్వహించారు. వైభవపేతంగా నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని ఆమె కోరారు. నవరాత్రులు నిర్వహించే పూజా కార్యక్రమాలను సోమనాథ క్షేత్రం స్థానిక కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ వివరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, క్షేత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెగిపోయిన విద్యుత్ లైన్‌కు వెంటనే మరమ్మతులు

**- సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం/వార్త వేదిక సూర్య :** సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవిచెరువు గ్రామంలోని కొత్తపేటలో బొడ్రాయి దగ్గర నుంచి సుర్వి గాలయ్య పశువుల దొడ్డి వరకు ఉన్న విద్యుత్ లైన్ తెగిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్య నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు.విద్యుత్ శాఖ ఏడీ పద్మ తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరగా స్పందించిన విద్యుత్ శాఖ ఏడీ పద్మ లైన్‌మెన్ అక్కడికి పంపించి,తెగిపోయిన విద్యుత్ లైన్‌ను వెంటనే పునరుద్ధరించారు.అలాగే విద్యుత్ లైన్ కింద పెరిగిన కంపచెట్లు,ఇతర అడ్డంకులను జేసీబీ సహాయంతో తొలగించి,విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.సమస్యను గ్రామసభలో ప్రస్తావించిన వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## రజక సంఘం మండలాధ్యక్షుడిగా జూపల్లి పాండు

**బొమ్మలరామారం, అక్టోబర్ 2(వార్తా వేదిక సూర్య) :**



మండల రజక సంఘం నూతన కమిటీని శుక్రవారం గౌరవ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా రంగాపురం గ్రామానికి చెందిన జూపల్లి పాండు,ప్రధాన కార్యదర్శిగా నాగినేనిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎడిజర్ల భూపాల్, ఉపాధ్యక్షులుగా జూపల్లి వెంకటేష్, రాచకొండ నవీన్, వట్టిపల్లి నరసింహులు, కోశాధికారిగా జూపల్లి జంగయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా వడ్లకొండ అనిల్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా జూపల్లి పాపులు, వెంకటేష్,లింగయ్య, శ్రీకాంత్, భారత్, రాములు, సత్యనారాయణ, లింగం, మహేష్, వినోద్ , భాస్కర్,కనకరాజు, హరికృష్ణ, భానుప్రకాష్, రఘు, బిక్షపతి, మహేష్ తదితరులను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జూపల్లి పాండు మాట్లాడు తూ.. రజక సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజక వృత్తిదారుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలదే కీలకపాత్ర

**- ఎస్సై కుమార స్వామి**



**మోటకొండూరు, అక్టోబరు 2(వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో స్థానిక ఎస్సై కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీసీ కెమెరాల ఆవశ్యకత, భద్రతపై గ్రామస్తులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పెరుగుతున్న నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో చోరీలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు నేరస్థులను సులభంగా గుర్తించి, త్వరగా పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ ఇళ్లు, ప్రధాన వీధులు, కిరాణా షాపులు, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, పగలు లేదా రాత్రి సమయాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, పోలీసు సిబ్బంది రవి,పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**వలిగొండ ,అక్టోబర్ 2 ( వార్తా వేదిక సూర్య ):**



జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మలుగ మాధవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని సహదేవ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన బాటలో నడవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, జిల్లా గౌరవ సలహాదారులు బోడిగె సుదర్శన్, ఉద్యమకారుల ఫోరం నాయకులు బత్తిని రవీందర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, ఐటి పాముల పుష్ప,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశ్వర్లు, ధనంజయ, మారగోని నరసింహ, కూర వెంకటేష్ , కన్నె కంటి రామాచారి, అప్పిశెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి సాధించాలి



**బొమ్మలరామారం, అక్టోబర్ 2 (వార్తా వేదిక సూర్య):** గాంధీజీ స్ఫూర్తితో గ్రామ అభివృద్ధిని సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఫకీర్ గూడెం గ్రామ సర్పంచ్ బోయినీ లతా నరసింహ అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడబోయిన గణేష్ ముదిరాజ్, జగర్ల ఆనంద్, అంగన్వాడి ,ఆశ కార్యకర్తలు మహిళ లు తదితరు లు ఉన్నారు.

## శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ వెంకట్ రాజుకు 'బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

**యాదాద్రి భువనగిరి /వార్తా వేదిక సూర్య:-**




ప్రైవేట్ విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ వెంకట్ రాజు కు ప్రతిష్టాత్మక 'బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు' అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బి-స్మార్ట్ (దీ-చాహీూ) ఆధ్వర్యంలో.. ప్రైవేట్ రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, కళాశాల లెక్చరర్లను గౌరవించేందుకు ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.భువనగిరి పట్టణంలోని వివేర హోటల్లో గాంధీ జయంతి సందర్భంగా బి స్మార్ట్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యున్నతికి, ప్రైవేట్ విద్యాభివృద్ధికి శ్రీ వెంకట్ రాజు చేస్తున్న అపారమైన కృషిని గుర్తించిన నిర్వాహకులు.. ఆయనను ఎంపిక చేసి 'బెస్ట్ టీచర్ అవార్డు'తో ఘనంగా సత్కరించారు. తమ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కడం పట్ల సాయి రాఘవేంద్ర ఒకేషనల్ కళాశాల యాజమాన్యం, తోటి అధ్యాపక బృందం మరియు విద్యార్థులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఆయన మార్గదర్శకత్వంలో కళాశాల మరింత ముందుకు వెళ్లాలని, విద్యార్థులకు ఆయన ఎప్పటికీ ఇలాగే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముల్కపల్లి గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు

**తుర్కపల్లి మండల్ 2 (వార్త వేదిక సూర్య);**



ముల్కల పల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి భానోత్ భూలి అధ్యక్షతన మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా వేడుకలు జరపడం జరిగింది మరియు గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ బానోత్ బులి మాట్లాడుతూ , ఎదీ- +=ూవీ -+ వికసిత్ స్కీములు రైతులకు ఉపయోగపడే ఈ విధంగా ఉన్నాయని అని ప్రతి ఒక రైతు ఈ యొక్క అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెబోయిన ప్రేమలత సాయి , మండల పంచాయతీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు గారు, పంచాయతీ కార్యదర్శి కూరెళ్ల నాగరాజు,వాటర్ ూజుఅనంతరెడ్డి వార్డ్ మెంబెర్స్ శారదా, వెంకటేష్, నాను,భాస్కర్, లలిత, కారోబార్ శ్రీశైలం యాదవ్ , అంగన్వాడి సులోచన శ్యామల భాగ్య, ఆశలు మంగ, అంబికా, సుజాత ఝు,వీబీకే భాగ్య,గ్రామ ప్రజలుమాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప బిక్షపతి,నరేష్, వీరేష్,దుర్గయ్య, చింటూ, మధుకర్,పద్మ, లక్ష్మి,శ్రీశైలం, ఐలేష్, రాజు, మల్లయ్య, మణెమ్మ,పోచమ్మ, నవీన్ గ్రామ పంచాయతీ సిబ్బంది

## ఎస్సీ కమిషన్‌లో మాదిగ, ఉపకులాల జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

**అడ్డగూడూర్, అక్టోబర్ 2 (వార్త వేదిక సూర్య) :**



ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకాలలో రొటేషన్ పద్ధతిని అవలంబించి మాదిగ, ఉపకులాలకు చెందిన అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ మాదిగ, ఉపకులాల జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం తిరుమలగిరిలోని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీఎంజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో త్వరలో చేపట్టనున్న నూతన నియమాకాల్లో జర్నలిస్ట్ రంగానికి చెందిన అర్హులకు చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పటివరకు రాజకీయ కోణంలో జరిగిన ఎంపికలకు భిన్నంగా రొటేషన్ పద్ధతిని అమలు చేసి వివిధ సామాజిక వర్గాలకు, ముఖ్యంగా మాదిగ, ఉపకులాల జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల, మంత్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంజెఎపు రాష్ట్ర గౌరవ సలహాదారు జిలకర కృష్ణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియం నాగయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా!
అయితే మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 1000 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183
AD SIZE: 100 MM X 80 MM

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**